నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 238 | శుక్రవారం 04 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3

జనసేన యువజన విభాగం 'జై కొట్టు'.. పిఠాపురంలో లోగో ఆవిష్కరణ

మద్రాస్ హైకోర్టులో స్టాలిన్‌కు ఎదురుదెబ్బ

కొలత్తూర్ నియోజకవర్గంలో ఓటమిపాలైన స్టాలిన్ — 2లో

ఈవీఎంలు, వీవీపాట్‌లలో అక్రమాలు జరిగాయంటూ పిటిషన్

పిటిషన్ విచారణార్హం కాదన్న ధర్మాసనం

రూ. 5 కోట్ల అక్రమాస్తులు.

టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్

నిన్న ఉదయం నుంచి లోకనాథం, ఆయన బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు — 2లో

బంగారం, వెండి, విలువైన స్థలాలు గుర్తింపు

ఈరోజు సోదాలు ముగిసిన వెంటనే అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) డిప్యూటీ ఈవో లోకనాథంను అవినీతి

స్థానిక ఎన్నికలు.. జరిపి తీరుతాం

అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు, కొత్త పింఛన్లు

రాష్ట్ర మంత్రులతో సమావేశమైన నారా లోకేశ్

స్థానిక ఎన్నికలను వాయిదా వేసే ప్రసక్తి లేదని వెల్లడి

ఈ ఎన్నికలను వాయిదా వేయించేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని విమర్శ — 2లో

రాష్ట్ర మంత్రులతో విద్యాశాఖ మంత్రి ఈరోజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీల యంత్రాంగాన్ని సంపూర్ణంగా సన్నద్ధం చేయడం, కొత్త పింఛన్ల పంపిణీ ప్రక్రియతో పాటు శాఖాపరమైన పనితీరుపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశలవారీగా కొత్త పింఛన్లు అందజేయాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అందిన ప్రతి దరఖాస్తును ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాయిదా వేసే ప్రసక్తే లేదని, అక్టోబర్ నాటికే సమగ్ర ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని లోకేశ్ తేల్చి చెప్పారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రభుత్వం చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరిస్తోందని తెలిపారు. మొదట పురపాలక (మున్సిపల్), ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, చివరగా పంచాయతీ ఎన్నికలు క్రమపద్ధతిలో జరుగుతాయని వెల్లడించారు. స్థానిక ఎన్నికలను వాయిదా వేయించి, కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయేలా చేసి రాష్ట్రానికి నష్టం చేకూర్చాలనే లక్ష్యంతో

అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో మంత్రుల ఫొటోలు లేకపోవడం సరికాదు : చంద్రబాబు

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.సచివాలయంలో ర్వహించిన సమీక్షా సమావేశంలో — 2లో

వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో కనిపించని మంత్రి నిమ్మల ఫొటో

నిమ్మల ఫొటోను ముద్రించకపోవడాన్ని తప్పుబట్టిన చంద్రబాబు

భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని ఆదేశం

కొండా సురేఖకు బిగ్ షాక్..

క్యాబినెట్ నుంచి బర్తరఫ్?

కొండా సురేఖను క్యాబినెట్ నుంచి తప్పించాలని నిర్ణయం

సీఎంవో నుంచి రాజ్‌భవన్‌కు లేఖ వెళ్లినట్లు సమాచారం

రాజీనామాకు సురేఖ అంగీకరించకపోవడంతో చర్యలు

సురేఖ కుటుంబ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో విభేదాలు — 2లో

కఠిన చర్యలు ప్రతిపాదిస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖను క్యాబినెట్ నుంచి తప్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి లోక్‌భవన్‌కు లేఖ వెళ్లినట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి సీఎంవోకు వచ్చిన సమాచారం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మంత్రి పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖను అధిష్ఠానం కోరినట్లు సమాచారం. ఆమె అందుకు అంగీకరించకపోవడంతో బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

36 వేల కి.మీ ఎత్తు నుంచి భారత్‌పై నిఘా.. ఈఓఎస్-05తో ఇస్రో భారీ ప్రయోగం!

ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళ్లండి

నీళ్లపై గొడ్డలి పాట్టీ తప్పుడు ప్రచారం — 2లో

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ముందుకు

23 మున్సిపాలిటీల్లోనూ ఎన్నికలు జరిగేలా చర్యలు

అన్ని ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలి

అందుకు ఇంచార్జ్‌? మంత్రులు బాధ్యత తీసుకోవాలి

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

ఎల్‌నినో పరిస్థితులపై కేంద్రానికి లేఖ రాస్తాం

జీఎస్‌డీపీ తగ్గకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు

పశుగ్రాసానికి ఎలాంటి కొరత లేకుండా చూడాలి

సీడ్ బాల్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి

అజెండా అంశాలు, తాజా పరిణామాలపై సమీక్ష

సహచర మంత్రులతో సుదీర్ఘంగా చర్చించిన సీఎం

మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు సహచర మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఈ సంవత్సరంలోనే పూర్తి చేసి, వచ్చే ఏడాదికి ఎలాంటి ఎన్నికలు మిగలకుండా కోర్టు సమస్యలను పరిష్కరించుకుదామని చంద్రబాబు స్పష్టం చేశారు. 100 మున్సిపాలిటీలతో పాటు కోర్టు పరిధిలో ఉన్న 23 మున్సిపాలిటీల్లోనూ ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ఇంచార్జ్? మంత్రులు బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. అదేవిధంగా జిల్లాల్లో జఠిలమైన సమస్యల పరిష్కారానికి ఇంచార్జ్? మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిష్కారం కాని అంశాలను సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. నరసాపురంలో ప్రజల ఆధీనంలో ఉన్న ఆరు వేల ఎకరాలకు రెండు నెలల్లో పట్టాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భూములను గుర్తించి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని

నన్ను తొలగించడం కుట్రే..

నన్ను తొలగించకపోతే తప్పుకుంటానన్నారు

బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు

కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటా.. నేను పార్టీ మారను

నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని

రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు

బీసీ మహిళా మంత్రిగా అనచివేతకు గురయ్యా

నిర్ణయంపై రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

బర్తరఫ్ పై మీడియా సమావేశంలో కొండా సురేఖ

అధిష్టానానికి పంపిన లేఖ కొండా సురేఖ రిలీజ్

మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్ఠానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ఆమె ధ్రువీకరించారు. ఈ సందర్భంగా టీవీ9తో మాట్లాడిన సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు. తనను తొలగించే ముందు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తన వివరణ కూడా తీసుకోలేదని, రాజీనామా చేయాలని కూడా ఎవరూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు. తనతో మాట్లాడి వివరణ తీసుకుని ఉండాల్సిందని అన్నారు. తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. అయితే తదుపరి కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

సెప్టెంబర్ 4న ఈఓఎస్-05 ప్రయోగం

తెల్లవారుజామున 2.55 గంటలకు లాంచ్

జీఎస్ఎల్వీ-ఎఫ్17తో ఉపగ్రహ ప్రయోగం

దాదాపు 36 వేల కి.మీ. ఎత్తులో నిఘా సరిహద్దులు, తీరాలపై నిఘాకు ఉపయోగం

దాదాపు ఎనిమిది నెలల విరామం తర్వాత ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. వరుసగా రెండు పీఎస్ఎల్వీ ప్రయోగాలు విఫలమైన నేపథ్యంలో.. ఈసారి జీఎస్ఎల్వీ-ఎఫ్17తో ప్రతిష్ఠాత్మక మిషన్‌ను చేపట్టనుంది. సెప్టెంబర్ 4న తెల్లవారుజామున 2.55 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ మిషన్‌లో ఈఓఎస్-05 ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌ను అంతరిక్షంలోకి పంపనున్నారు. భూమికి దాదాపు 36 వేల కిలోమీటర్ల ఎత్తులో పనిచేసే ఈ ఉపగ్రహం..

మరింత పెరిగిన నేపాల్ మృతుల సంఖ్య

1,252 మంది ఆకస్మిక వరదల్లో మృతి

ఇంకా దొరకని 4,800 మంది ఆచూకీ

నేపాల్ ప్రకృతి విలయంలో మృతుల సంఖ్య ఏకంగా 1,252కి చేరింది. విపత్తు జరిగి వారం రోజులు దాటినా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. అదే సమయంలో ప్రభావిత ప్రాంతాల నుంచి మరిన్ని మృతదేహాలను అధికారులు వెలికితీశారు. నేపాల్ పోలీసులు విడుదల చేసిన గణాంకాల ప్రకారం చిత్వాన్ జిల్లాలో 355, నవల్‌పరాసి తూర్పులో 218, నవల్‌పరాసి పశ్చిమంలో 208,

భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు

భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య చర్చలు

భారత్, బెల్జియం మధ్య పలు కీలక ఒప్పందాలు

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు జరిగాయి. అందులో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు.

ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళ్ళండి

ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై వివరాలతో ఇవాళే కేంద్రానికి లేఖ రాస్తామని చంద్రబాబు తెలిపారు. గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి వర్షపాతం లోటు నమోదైందని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశం జిల్లాలో 70 శాతం లోటు ఉందన్నారు. దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం లోటు 14 శాతం ఉంటే ఏపీలో 52 శాతం ఉందని వివరించారు. ప్రతి నెలా క్షేత్రస్థాయి పరిస్థితులను కేంద్రానికి నివేదించాలని ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటికి ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాలకు తాగునీటిని రవాణా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవకాశమున్న చోట నీటి నిల్వలు పెంచాలని, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైతే అదనపు బోర్లకు అనుమతించాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీఎస్‌డీపీ తగ్గకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. పశుగ్రాసానికి ఎలాంటి కొరత లేకుండా చూడాలని, సీడ్ బాల్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి మంత్రివర్గ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్షించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు విపత్తు నిర్వహణ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందే అన్ని అవకాశాలను పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రానికి ఎప్పటికప్పుడు నివేదిస్తూ అవసరమైన సహాయం పొందేందుకు చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. లాశయాల్లో నీరు ఉన్నప్పటికీ పంటలకు నీరు ఇవ్వడం లేదంటూ వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపైనా దుష్ప్రచారం జరుగుతోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మంత్రులు, పార్టీ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉంటూ వాస్తవాలను వివరించాలని సూచించారు గ్రౌండ్‌వాటర్ డేటాను అందుబాటులో ఉంచి రైతు సేవా కేంద్రాల ద్వారా అన్నదాతలకు అవసరమైన సమాచారాన్ని అందించాలని చంద్రబాబు ఆదేశించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించే కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే అవాస్తవాల ప్రభావానికి నేటి తరం లోనుకాకుండా వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వం కూడా చురుగ్గా వ్యవహరించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు నిరంతరం పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశించారు. రైతు బజార్లలో బియ్యాన్ని తక్కువ ధరకు అందిస్తున్నట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. మిగిలిన నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. సూర్యఘర్ పథకం వినియోగంలో నాలుగో స్థానంలో ఉన్న ఏపీని మొదటి స్థానానికి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలో కనీసం 20 లక్షల కనెక్షన్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లకు సబ్సిడీ ఇస్తున్న నేపథ్యంలో మెజార్టీ సబ్సిడీ ఆంధ్రప్రదేశ్?కు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎల్ఎంసీ ప్రారంభించిన సందర్భంగా మంత్రులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా గౌరవం తెలిపారు. కేబినెట్ హాల్‌లోకి ఆయన అడుగుపెట్టగానే మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో అభినందించారు. రెండు ప్రాజెక్టుల ప్రారంభం సందర్భంగా సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు స్టాండింగ్ ఓవేషన్‌తో అభినందనలు తెలిపారు. వెలిగొండ ప్రారంభ కార్యక్రమాన్ని జలవనరులు, ఆర్థిక శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాయని చంద్రబాబు ప్రశంసించారు. సింప్లిసిటీని పాటిస్తూ సమర్థంగా పనిచేసిన మంత్రి నిమ్మల రామానాయుడిని ముఖ్యమంత్రి అభినందించారు. వెలిగొండ, పోలవరం ఎల్ఎంసీలకు నీటి విడుదల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మంత్రి, ఇంజనీరింగ్ అధికారులకు సీఎం అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాల నిర్వహణలో సమన్వయ లోపంతో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరగడం సరికాదని చంద్రబాబు స్పష్టం చేశారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. వెలిగొండ, పోలవరం ఎల్ఎంసీ ప్రకటనల్లో మంత్రి నిమ్మల రామానాయుడు ఫొటో లేకపోవడాన్ని సీఎం తప్పుబట్టారు. ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మదనపల్లిలో హార్టికల్చర్ హబ్‌కు ఈ నెల 2 లేదా 3వ వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు చంద్రబాబు తెలిపారు. దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు కానుందని వెల్లడించారు. రాష్ట్రంలో స్థానిక ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం కల్పించాలని సూచిస్తూ ఆంధ్ర పాప్‌కార్న్, అరకు కాఫీని ప్రతి గ్రామానికి విస్తృతంగా తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు.

కొండా సురేఖకు బిగ్ షాక్..

సీఎంవో లేఖను రాజ్‌భవన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాసేపట్లో గవర్నర్ కార్యాలయం నుంచి అధికారిక సమాచారం వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ వ్యవహారం వెనుక కొంతకాలంగా తెలంగాణ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సురేఖ కుటుంబ సభ్యుల వ్యాఖ్యలతో వివాదం మరింత ముదిరింది. సురేఖ కుమార్తె కొండా సుష్మితా పటేల్ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. ఈ పరిణామాలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా అధిష్ఠానం కఠినమైన నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ఢిల్లీ పెద్దలను కోరినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు బర్తరఫ్ ప్రక్రియ పూర్తయితే కొండా సురేఖ తదుపరి అడుగు ఏంటన్నదే ఆసక్తికరంగా మారింది. ఆమె పార్టీ అధిష్ఠానంతో పోరాడతారా? లేక భవిష్యత్ రాజకీయ వ్యూహాన్ని మార్చుకుంటారా? అన్నది ఉత్కంఠగా మారింది.

మద్రాస్ హైకోర్టులో స్టాలిన్‌కు ఎదురుదెబ్బ

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన సొంత నియోజకవర్గమైన కొలత్తూర్‌లో ఎదురైన ఓటమిని సవాలు చేస్తూ... ఈవీఎంలు, వీవీపాట్ స్లిప్పుల రీ-కౌంటింగ్ నిర్వహించి ప్రత్యర్థి విజయాన్ని రద్దు చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, అది విచారణార్హం కాదంటూ కొట్టివేసింది. వివరాల్లోకి వెళితే... కొలత్తూర్ శాసనసభ నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో స్టాలిన్ పరాజయం పాలయ్యారు. అయితే ఈవీఎంలు, వీవీపాట్‌లలో అక్రమాలు జరిగాయని, కొన్ని యంత్రాలు అభ్యర్థి పేరును కూడా గుర్తించడంలో విఫలమయ్యాయని ఆరోపిస్తూ స్టాలిన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. 100 శాతం వివిపాట్ స్లిప్పులను లెక్కించి, తనను విజేతగా ప్రకటించాలని కోర్టును కోరారు. అయితే కేంద్ర ఎన్నికల సంఘం తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాదులు.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329(ఎ), ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ఫలితాలను కేవలం 'ఎలక్షన్ పిటిషన్' ద్వారా మాత్రమే సవాలు చేయాల్సి ఉంటుందని, సాధారణ రిట్ పిటిషన్ ద్వారా కాదని స్పష్టం చేశారు. ఈ వాదనలతో ఏకీభవించిన మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎ. ధర్మాధికారి, జస్టిస్ జి. అరుళ్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం స్టాలిన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది తీర్పు వెలువరించింది.

రూ. 5 కోట్ల అక్రమాస్తులు..

టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్

నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఆయనను అదుపులోకి తీసుకున్న అధికారులు, అనంతరం తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నిన్న ఉదయం నుంచే తిరుపతి ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి లోకనాథం నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ విస్తృత సోదాలు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఈ తనిఖీల్లో దాదాపు రూ. 5 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను ఏసీబీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. తనిఖీల సమయంలో ఆయన నివాసంలో 2 కిలోల బంగారం, 6.5 కిలోల వెండి, రూ. 12.50 లక్షల ద్రవ్య నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ఆయన భార్య, కుమారుడి పేర్లతో పలుచోట్ల ఇళ్లు, విలువైన స్థలాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. నిన్న ప్రారంభమైన సోదాలు ముగిసిన వెంటనే, ఈరోజు ఆయనను అరెస్ట్ చేశారు. టీటీడీ కీలక అధికారిని ఏసీబీ అరెస్ట్ చేయడం ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో తీవ్ర కలకలం రేపింది.

మరింత పెరిగిన నేపాల్ మృతుల సంఖ్య

నువాకోట్ జిల్లాలో 177 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రసువా జిల్లాలో 127, గోర్ఖాలో 69, ధాడింగ్‌లో 60, తహనులో 38 మృతదేహాలను వెలికితీశారు. మరోవైపు నేపాల్ సైన్యం నేతృత్వంలోని సంయుక్త సహాయక బృందాలు గురువారం తొమ్మిదో రోజు కూడా తమ గాలింపు, సహాయక చర్యలను కొనసాగించాయి. దాదాపు 4,800 మందికి పైగా గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యల్లో 11,993 మందిని రక్షించినట్లు తెలిపారు. వరద బీభత్సం సృష్టించిన ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. గుర్తుపట్టలేనతంగా ఉన్న మృతదేహాలను ఐఓం పరీక్షలకు పంపుతున్నారు. నిర్ధరించిన వాటిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. 1,113 మృతదేహాల పోస్టుమార్టం, న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేశామని నేపాల్ పోలీసులు వెల్లడించారు. గుర్తుతెలియని 911 మృతదేహాల వెబ్‌సైట్‌లో ఉంచారు. గల్లంతైన తమవారు ఇక తిరిగిరారని భావించిన కుటుంబ సభ్యులు పశుపతి ఆర్యఘాట్ వద్ద ప్రతీకాత్మక దహన సంస్కారాలు నిర్వహించారు. వరదల్లో కొట్టుకుపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ప్రార్థనలు చేస్తున్నారు. మరోవైపు నువాకోట్‌లోని బిదూర్‌లో వరద వల్ల రోడ్లు కొట్టుకుపోగా నేపాల్ ఆర్మీ త్రిశూలీ నదిపై తాత్కాలికంగా జిప్‌లైన్ ఏర్పాటు చేసింది. జిప్‌లైన్ ద్వారా ప్రజల్ని నదికి ఒకవైపు నుంచి మరోవైపు తరలిస్తోంది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో 21,314 మంది భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, భోటేకోశీ, త్రిశూలీ నదులపై ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టుల భూగర్భ సొరంగాల్లో భారీగా బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. సొరంగాల మార్గాలు కూడా ఎక్కడున్నాయో గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. వివిధ హైడ్రోపవర్ ప్రాజెక్టుల నుంచి 947 మంది కార్మికులు గల్లంతయ్యారు. ప్రాణాలతో ఉన్నవారిని రక్షించేందుకు అన్నివనరులు వాడుతున్నామని నేపాల్ హోంమంత్రి సుదాన్ గురుంగ్ తెలిపారు. దీనికితోడు సింధుపాల్‌చోక్‌లో 60.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం సహా రసువా, నువాకోట్, ధాడింగ్ తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తుండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు సవాల్‌గా మారింది.నేపాల్‌లో జరుగుతున్న సహాయక, పునరావాస చర్యలకు మద్దతుగా భారత్, చైనా సహా పలు దేశాలు పెద్ద ఎత్తున ఆహారం, మందులు, ఇతర సహాయక సామగ్రిని పంపిస్తున్నాయి. తాజాగా అమెరికా రెండో విడత మానవతా సామగ్రిని పంపించింది. ఈ మేరకు గురువారం రెండు అమెరికా సైనిక కార్గో విమానాలను పంపినట్లు భారత్?లో అమెరికా రాయబారి సెర్గియో గోర్? సోషల్ మీడియాలో వెల్లడించారు. నేపాల్ నేతృత్వంలోని గాలింపు, సహాయక, పునరుద్ధరణ చర్యలకు మద్దతుగా 5,000 ప్రత్యేక విపత్తు బాధితుల పునరుద్ధరణ సామాగ్రి, 500 ప్రథమ చికిత్స కిట్లు, స్ట్రెచర్లు, ఫ్రంట్-ఎండ్ లోడర్లను పంపించామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం ఇప్పటికే ప్రకటించిన 3.6 మిలియన్ డాలర్ల అమెరికా సహాయాన్ని అందించామని గోర్ చెప్పారు. కాగా, భారత్ బుధవారమే మరో 5 టన్నుల ఔషధాలను నేపాల్‌కు పంపింది. దీంతో పాటు ప్రత్యేక పరికరాలను, 11 మంది నిపుణులను తీసుకొని ఐదో విమానం నేపాల్‌కు వెళ్లింది. ఇప్పటి దాకా 166 మంది భారతీయులను సహాయక సిబ్బంది రక్షించారు.

రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

తాను తప్పు చేశాననే భావన లేదన్నారు. తన కుమార్తె కొండా సుస్మిత మాట్లాడిన మాటలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె అభిప్రాయాలను తాము ఖండించాల్సిన అవసరం లేదన్నారు. ఆమెతో తాము మాట్లాడించలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా.. తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారిలో తామే ముందున్నామని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని సురేఖ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తమకు అభిమానం ఉందన్నారు. 2018లో కూడా ఇదే "దుష్టశక్తులు" తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆర్ఎస్ వైపు చూడాల్సి వచ్చిందని చెప్పారు. అన్ని విషయాలను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించినట్లు వెల్లడించారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు. తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉందని అన్నారు. మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు.

భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు

రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి-భద్రత వంటి అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు. ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోందని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు. ఇక ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు, ఉద్రిక్తతలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై భారత్ వైఖరిని మోదీ మరోసారి స్పష్టం చేశారు. అంతర్జాతీయ వివాదాలకు చర్చలు, దౌత్యం, న్యాయపాలన ఆధారంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్రెయిన్ లేదా పశ్చిమాసియా అయినా ఘర్షణలు త్వరగా ముగిసి శాంతి నెలకొనేందుకు చేపట్టే ప్రయత్నాలకు భారత్?, బెల్జియం మద్దతు ఇస్తాయని తెలిపారు. ఉగ్రవాదంపై కూడా ఇరుదేశాలు ఒకే వైఖరిని కలిగి ఉన్నాయని మోదీ చెప్పర్ధ. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నిర్మూలించేందుకు కలిసి పనిచేయడం రెండు దేశాల ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు. భారత్?, బెల్జియం మధఅయ భవిష్యత్ సహకారంలో క్లీన్ ఎనర్జీ, సురక్షితమైన సరఫరా వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది సుస్థిర ఇంధన రంగంలో ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మరింత ఊతమిస్తుందని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కీలక ఖనిజాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంపైనా ఇరుదేశాలు దృష్టి సారించాయి. ఖనిజాల ప్రాసెసింగ్, రీసైక్లింగ్‌లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని తెలిపారు. సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అధునాతన సాంకేతిక రంగంలోనూ భారత్, బెల్జియం మధ్య సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో బెల్జియం సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి ఉత్పత్తి సామర్థ్యం ఒకదానికొకటి అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలోనూ భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు ఇరుదేశాలు ఆసక్తి చూపాయి. ఆధునిక రక్షణ సాంకేతికత పరికరాల తయారీ, పరిశ్రమల మధ్య భాగస్వామ్యానికి అవకాశాలను అన్వేషించున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల సంబంధాలకు కొత్త అవకాశాలను తెరుస్తుందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. భారత్, యూరప్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య శక్తుల్లో రెండుగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. రెండు పక్షాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక వృద్ధి, ఉమ్మడి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు

36 వేల కి.మీ ఎత్తు నుంచి భారత్‌పై నిఘా.. ఈఓఎస్-05తో ఇస్రో భారీ ప్రయోగం!

భారత్‌కు ఆకాశం నుంచి నిరంతర నిఘా సామర్థ్యాన్ని అందించనుంది. దేశ భూభాగం, తీరప్రాంతాలు, వాతావరణ వ్యవస్థలు, విపత్తులకు గురయ్యే ప్రాంతాలను ఎప్పటికప్పుడు గమనించేందుకు ఇది ఉపయోగపడుతుంది. హై రిజల్యూషన్ కెమెరా ద్వారా సరిహద్దుల భద్రతకు కూడా తోడ్పడనుంది.ఈఓఎస్-05ను సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టేలా మిషన్‌ను రూపొందించారు. జియోసింక్రోనస్ ఆర్బిట్ నుంచి పనిచేసే తొలి భారతీయ ఇమేజింగ్ శాటిలైట్‌గా ఈఓఎస్-05 ప్రత్యేకత సాధించనుంది. దీని ప్రయోగ బరువు సుమారు 2,367 కిలోలు.ఈ ప్రయోగానికి ఉపయోగిస్తున్న జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ 51.7 మీటర్ల ఎత్తు ఉంటుంది. లిఫ్టాఫ్ సమయంలో దాని బరువు 420.5 టన్నులు. మూడు దశలతో రూపొందిన ఈ రాకెట్‌లో 4 మీటర్ల వ్యాసం ఉన్న పేలోడ్ ఫెయిరింగ్ ఉంటుంది.మొదటి దశలో భారీ ఎస్-139 ఘన ఇంధన మోటార్‌తో పాటు నాలుగు ద్రవ ఇంధన బూస్టర్లు పనిచేస్తాయి. ఎస్-139లోనే 138 టన్నుల ఘన ఇంధనం ఉంటుంది. నాలుగు బూస్టర్లలో కలిపి సుమారు 170 టన్నుల యూహెచ్25, నైట్రోజన్ టెట్రాక్సైడ్ ఇంధనాలు ఉంటాయి.రెండో దశలో ద్రవ ఇంధన సాంకేతికతను ఉపయోగించారు. ఇందులో 42 టన్నుల యూహెచ్25, డైనైట్రోజన్ టెట్రాక్సైడ్ ఉంటాయి. చివరి దశలో భారతీయ క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్ సీయూఎస్-5 కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో లిక్విడ్ హైడ్రోజన్, లిక్విడ్ ఆక్సిజన్‌తో కలిపి 15 టన్నుల క్రయోజెనిక్ ఇంధనం ఉంటుంది. చివరి దశ తన పని పూర్తిచేసిన తర్వాత ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఆ తర్వాత భూమిపైకి నిరంతర నిఘా అందించే ఈ 'హాక్ ఐ' తన అసలు పని మొదలుపెట్టనుంది.

స్థానిక ఎన్నికలు జరిపి తీరుతాం

వైసీపీ ఆడుతున్న 'గొడ్డలి రాజకీయాల' కుయుక్తులు ఎంతమాత్రం సాగవని మండిపడ్డారు. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల భారీ విజయమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు విద్య, సంక్షేమ, వైద్య శాఖలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌ల పట్ల మంత్రులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే, మాట వినని అధికారులపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, సెప్టెంబర్ 9తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా... ఆనాటి కక్షసాధింపు చర్యల నుంచి రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేలా ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి కొరతను ముందస్తు పొదుపు చర్యలతో అధిగమించాలని మంత్రులకు సూచించారు.

అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో మంత్రుల ఫొటోలు లేకపోవడం సరికాదు: చంద్రబాబు

ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవడం తీవ్రమైన పొరపాటని, ఇది ఏమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో జలవనరుల శా

హలో మాల-- చలో మార్కాపురం కార్యక్రమంను జయప్రదం చేయండి.

బేతంచెర్ల సెప్టెంబర్ 3 (నంది పత్రిక). హలో మాల చలో మార్కాపురం అనే నినాదంతో సెప్టెంబర్ 6 వ తేది ఆదివారం నాడు,మార్కాపురంలో జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ చేయాలని రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి పిలుపునిచ్చారు. అందులో భాగంగా గురువారం నాడు బేతంచర్ల పట్టణంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ బేతంచెర్ల డోన్ ప్యాపిలి మండలాల నుంచి, మాల మహానాడు కార్యకర్తలు, మాల ఉద్యోగ సంఘాలు మహిళా సంఘాలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి. అశోక్ బాబు,ప్రముఖ హైకోర్టు న్యాయవాది జై భీమ్రావు పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ కుమార్, రచయిత రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు వెంచర్ల రాజేష్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ బాబు తదితరులు హాజరవుతున్నట్టు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు దాసరి మునిస్వామి, గౌరవ అధ్యక్షులు ఎద్దుల సుధాకర్ బనగానపల్లె నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు శ్రీరాములు, శ్రీదేవి, కంబగిరి తదితర మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

డోన్. సెప్టెంబర్ 01. (నంది పత్రిక):డోన్ పట్టణం నందు ఉన్నటువంటి భాష్యం పాఠశాల నందు కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. భాష్యం పాఠశాల చైర్మన్ భాష్యం రామకృష్ణ సార్గారు, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు సార్గారు, భాష్యం మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్రామ్, రాయలసీమ జోన్ రవి వర్మ ఆధ్వర్యంలో డోన్ భాష్యం పాఠశాల ప్రధానాచార్యులు రాధిక ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాయలసీమ జోన్ రవి వర్మ ముఖ్య అతిథిగా హాజరై కృష్ణాష్టమి వేడుకల ప్రాధాన్యతను పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల ప్రధానాచార్యులు రాధికా ప్రధానో పాధ్యాయులు దివ్య పాల్గొని విజయవంతంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు కృష్ణాష్టమి ప్రాధాన్యతను తెలియజేస్తూ చిన్నికృష్ణుడు గోపికలతో సరదాగా గడిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

రాయలసీమ ప్రజల న్యాయ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

కర్నూలు ప్రతినిధి. సెప్టెంబర్ 03. (నంది పత్రిక):కర్నూలు జిల్లాలో శాశ్వత హైకోర్టు బెంచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ఎ ఐ యు కె ఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. తిరుపాలు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వి. రమణ డిమాండ్ చేశారు. స్థానిక కర్నూలు నగరంలో జిల్లా కోర్టు ఎదుట లాయర్ నిర్వహిస్తున్నటువంటి దీక్ష కు మద్దతు తెలియ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల సీమ ప్రాంత ప్రజలు న్యాయ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల సమయం, డబ్బు వృథా అవుతోందన్నారు. సాధారణ ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలంటే కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు.కేవలం తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా శాశ్వత ప్రాతిపదికన హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని, రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై తక్షణమే చర్యలు తీసుకుని కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

మంగళగిరి లోని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి న్యాయ స్థానానికి 21 పోస్టులు మంజూరు

మంత్రివర్గ సమావేశంలో ఆమోదం

అమరావతి,సెప్టెంబరు 03. నంది పత్రిక:గుంటూరు జిల్లా మంగళగిరిలోని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి న్యాయస్థానానికి 21 పోస్టులు మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం అమరావతి వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో న్యాయశాఖకు సంబంధించి ఆమోదం లభించిన అంశానికి సంబంధించిన వివరాలను న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గతంలో ప్రభుత్వం జీవో ఎంఎస్ -6 ద్వారా 23-01-2023 న మంగళగిరిలో జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి న్యాయస్థానం ఏర్పాటు కు అనుమతి మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే న్యాయస్థానం నిర్వహణ కు సంబంధించి సిబ్బందిని అప్పుడు నియమించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మంగళగిరి శాసనసభ్యుడు, మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్& కమ్యూనికేషన్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ న్యాయస్థానం కు నిర్వహణ సిబ్బంది తో పాటు, పునరావృత (రికరింగ్), పునరావృతేతర (నాన్- రికరింగ్)వ్యయాలను భరించేందుకు అవసరమైన బడ్జెట్ ను మంజూరు చేయాలని ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనను తీసుకురావడం జరిగిందన్నారు.మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను దృష్టిలో పెట్టుకొని మంగళగిరి లోని జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి న్యాయస్థానం నిర్వహణకు 21 పోస్టులు మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడం జరిగిందని మంత్రి ఫరూక్ వివరించారు.ప్రజలకు న్యాయసేవలు చేరువ చేయడంతో పాటు సత్వర న్యాయం అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

బండి పరిమళ జ్యోతి కి రాష్ట్ర ఉత్తమ గురు బ్రహ్మ పురస్కారం

కాశినాయన, సెప్టెంబర్ 3 (నంది పత్రిక) వైయస్సార్ కడప జిల్లా కాశినాయన మండలం లోని రెడ్డి కొట్టాల జెడ్పీ హైస్కూల్ లో బండి పరిమళ జ్యోతి ని రాష్ట్ర ఉత్తమ గురు బ్రహ్మ పురస్కారంతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ 17 సంవత్సరాలుగా తను విద్యార్థుల కోసం చేస్తున్న వినూత్న బోధనా పద్ధతులను, టి ఎల్ ఎం,ఎలక్ట్రానిక్ వీడియో డివైస్, ట్యాబ్స్, డిజిటల్ విద్యా కార్యక్రమాలు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి మొదటి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బిఎస్ నారాయణరెడ్డి గారు పరిమళ జ్యోతిని మండల విద్యాశాఖ అధికారిని ఓ నిర్మల, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, పి ఎస్ హెచ్ఎం ఖదీర్ భాష, ఉపాధ్యాయుల సమక్షంలో రాష్ట్ర ఉత్తమ గురుబ్రహ్మ పురస్కారం తో ఘనంగా సత్కరించారు. కాశి నాయన మండలం ఎం ఈ ఓ నిర్మల మాట్లాడుతూ కాశి నాయన మండలంలో పరిమళ లాంటి ఉపాధ్యాయుని ఉండడం మండలానికి, మాకు చాలా గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ బావి పౌరులుగా, సమాజానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దే శిల్పి టీచర్. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పరిమళ జ్యోతిని రాష్ట్ర ఉత్తమ గురు బ్రహ్మ పురస్కార్ తో ఘనంగా సత్కరించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని వహీదా ఉపాధ్యాయుల గొప్పతనం గూర్చి పాట పాడి వినిపించండి రషీదా భరతనాట్యంతో అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మహేష్ కుమార్, సురేష్ , వెంకటసుబ్బయ్య, సావిత్రి ,విజయలక్ష్మి, శ్రీలత, భాష, దేవరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్లో అట్టహాసంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 3 (నంది పత్రిక) నంద్యాల జిల్లా బాబా నగర్ సమీపంలోని శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్లో పట్టాహాసంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలకు ముందుగా శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా ఆనందోత్సవాల మధ్య సాంప్రదాయ బద్ధంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో ఉట్టి మహోత్సవం ఆనందభరితంగా సాగింది. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణ నాటకాన్ని ప్రదర్శించగా అందరిని ఆకట్టుకుంది. నాటకంలోని ప్రతి అంశం ప్రదర్శించిన సమయంలో పిల్లలు కేరింతలు కొడుతూ వీక్షించారు. అనంతరం శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

నంద్యాలలో ఇంటర్ జోనల్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం

-ప్రారంభించిన డాక్టర్ మధుసూదనరావు

-బాక్సింగ్ శిక్షణ శిబిరాలు,రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు నంద్యాలలో నిర్వహిస్తాం: నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 03. (నంది పత్రిక): నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మధుమణి ఆసుపత్రి ఆడిటోరియంలో ఇంటర్ జోనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి ఫయాజ్ నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి అమరావతి క్రీడా పోటీలలో బాక్సింగ్ లో జిల్లా క్రీడాకారులు ఒక బంగారు పతకం, నాలుగు రజత పతకాలు సాధించి , విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల తర్వాత తృతీయ స్థానంలో నిలవడం నంద్యాలకు గర్వకారణం అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో క్రీడలకు విశేష ప్రోత్సాహం అందిస్తున్నందుకు క్రీడా సంఘాల తరపున డాక్టర్ రవి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. నంద్యాలలో బాక్సింగ్ శిక్షణ శిబిరాలు, రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు .డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడాకారులు మహమ్మద్ అలీ, మేరీ కోమ్ లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని నిరంతర సాధన ద్వారా ఉన్నత స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ ఆడిటోరియం క్రీడలకు కూడా వినియోగిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.నంద్యాల జిల్లా బాక్సింగ్ కార్యదర్శి ఫయాజ్ మాట్లాడుతూ ఈ పోటీలలో కర్నూలు,నంద్యాల, అన్నమయ్య మూడు జిల్లాల నుండి 150 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని, బాలురకు, బాలికలకు వేరువేరుగా వివిధ వెయిట్ కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్ తో పాటు, నంద్యాల పట్టణ కార్యదర్శి నూర్ భాషా, కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్, అహోబిలం జడ్పీ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర, అన్నమయ్య జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఆనంద్ , బాక్సింగ్ కోచ్ లు, రెఫరీలు ఉపేంద్ర, గణేష్, చంద్ర, జస్వంత్, పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సిమెంట్ నగర్ గొరుమానుకొండ గ్రామాలలో గ్రామ సభలు.

బేతంచెర్ల సెప్టెంబర్ 3 (నంది పత్రిక).బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ మరియు గోరుమాన్‌కొండ గ్రామ పంచాయతీలలో ఘనంగా గ్రామసభ నిర్వహణ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు, పరిశీలన, ధృవీకరణపై విస్తృత చర్చ జరిగింది. పంచాయతీ రాజ్ సంస్థల సాధారణ ఎన్నికల నేపథ్యంలో, గ్రామపంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో భాగంగా, బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ మరియు గోరుమాన్‌కొండ గ్రామ పంచాయతీలో గురు వారం గ్రామసభలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఓటర్ల గుర్తింపు, పరిశీలన, సవరణ మరియు ధృవీకరణ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామసభ నిర్వహించడం జరిగింది.బేతంచెర్ల మండల ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ మరియు ప్రత్యేక అధికారి శ్రీ ఎం. ఫజుల్ రహిమాన్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు. గ్రామసభలు నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గ దర్శకాలపై ప్రజలకు వివరించారు.గ్రామ స్థాయిలో ఉన్న ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఓటర్ల వివరాలను సక్రమంగా గుర్తించి ధృవీకరించడమే, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ప్రతి ఓటరు వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల ఓటరు జాబితాల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మరియు ఎంఈఓ శ్రీ సోమశేఖర్ గ్రామసభల కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల గుర్తింపు, పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియపై సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. గ్రామసభలలో ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ, ఫజుల్ రహిమాన్, ఎం.ఫజుల్ రహిమాన్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఓటరు జాబితాలు అత్యంత కీలకమైనవని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ఓటరు జాబితాల పరిశీలన చేపట్టడం వల్ల మరింత పారదర్శకత ఏర్పడుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్లు ఎన్ని ఉన్నాయి అన్నది ఎంపిటిఓ చదివి వినిపించడం జరిగినది.ప్రజలు కూడా తమ పేర్లు, ఇతర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు అవసరమైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఓటరు జాబితా సవరణ కార్య క్రమానికి గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామసభల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన ఓటర్ల సంఖ్య, వారి వివరాలు మరియు ఇతర సంబంధిత అంశాలపై చర్చించారు. అవసరమైన చోట సవరణలు చేపట్టి, నిబంధనలకు అనుగుణంగా ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున మరియు సోమశేఖర్, ఎంఈఓ పీడీఓలు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు సిమెంట్ నగర్ మరియు గోరుమాన్‌కొండ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పత్తూరులో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై గ్రామ సభ

కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 03 పత్తూరు గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని మొత్తం ఓటర్ల సంఖ్య, పురుషుల, మహిళల ఓటర్ల వివరాలతో పాటు కులాల వారీగా నమోదైన ఓటర్ల వివరాలను ప్రజలకు తెలియజేశారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ మస్తాన్ పాల్గొని ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, జాబితాలో తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, రామ సుబ్బయ్య, సారె రామానాయుడు, సచివాలయ సిబ్బంది, బూత్ లెవల్ అధికారి మౌనికతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కడప నగరం అంతా గుంతలమయం.

నంది ప్రతినిధి, సెప్టెంబర్ 3, కడప జిల్లా. కడప నగరం రైతు బజార్ దగ్గర నుంచి, తాలూకా పోలీస్ స్టేషన్ దగ్గర, స్టేట్ గెస్ట్ హౌస్ దగ్గర, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర, కనీసం కడప నగరంలో చిన్నపాటి వర్షం పడినా కూడా ప్రతి చోట రోడ్లు గుంతల మయం. ఈ మధ్యకాలంలో ఎవరో వస్తారు ఏదో చేస్తారు. పెద్దపెద్ద అధికారులు వచ్చినప్పుడు రోడ్లు నీటుగా ఉంటాయి ఆ తరువాత ఎక్కడ చూసినా గుంతలే ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోని వైనం. కనీసం ఒక ఆర్టీసీ బస్టాండ్ తర్వాత ఓల్డ్ బస్టాండ్ తర్వాత రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు తిన్న గ వై జంక్షన్ నుంచి తర్వాతే ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ జిల్లా కోర్ట్, ఎస్పి బంగ్లా. ఒక ముఖ్యమంత్రి గానీ లేదా ఒక పెద్ద గవర్నర్ గాని కనీసం సెవెన్ రోడ్స్ నుంచి రెండో గాంధీ బొమ్మ వరకు చూసుకున్న ఇదే పరిస్థితి. అయితే అధికారులకు ఏవండీ ఇలా ఉన్న రోడ్లన్నీ అడిగితే చేస్తామండి చూస్తామండి ఇదే మాట చెప్తారే గాని తొందరగా వచ్చి రోడ్లు మరమ్మతు చేసిన దాఖలాలు లేవు

కడప నగరం దేవుని కడపలో ఉండేటువంటి

నంది ప్రతినిధి, సెప్టెంబర్ 3, కడప జిల్లా కడపునగరంలోని రెండో డివిజన్ దేవుని కడప లో ఉండే రామకృష్ణ గారి తండ్రి గారికి ఆరోగ్యం బాగాలేదని విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన సీఈసీ సభ్యులు కే సురేష్ బాబు గారు మరియు మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాషా గారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి గారు శంకరాపురం సింధు గారు ఎల్లారెడ్డి గారు దాసరి శివా గారు రామసుబ్బయ్య గారు షఫీ గారు రమేష్ గారు పాల్గొన్నారు

అన్నదాతపై అక్రమ కేసులా?

భేషరతుగా ఎత్తివేయాలి నంది రైతు సమాఖ్య

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 3 (నంది పత్రిక)

సాగునీరు, తాగునీరు ఇవ్వాలని అడిగితే... నీరు విడుదల చేయాల్సిన ప్రభుత్వమే, అన్నం పెట్టే రైతులపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు న్యాయం? ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెళ్లిన రైతులపై, వారికి మద్దతుగా నిలిచిన మాజీ ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయడాన్ని 'నంది రైతు సమాఖ్య' అత్యంత తీవ్రంగా, కన్నీటి పర్యంతమై ఖండిస్తోంది! "రైతులు రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించలేదు, వినాశనం కోరలేదు. ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి, పశువుల దాహార్తి తీర్చడానికి నీళ్లివ్వమని వేడుకోవడమే మేము చేసిన నేరమా?" అని నంది రైతు సమాఖ్య నాయకులు గళమెత్తారు. వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే గేట్లు వేసి అడ్డుకోవడం, శాంతియుతంగా రోడ్డుపై కూర్చుంటే... ఏకంగా 35 మందిపై కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. కలెక్టరేట్ ఏమీ నిషేధిత ప్రాంతం కాదు, రైతులేమీ నేరస్థులు కారన్నారు. స్థానిక మంది రైతు సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ కోటిరెడ్డి ఎర్రన్న మీడియా సమావేశం నిర్వహించారు. నంది రైతు సమాఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ..శ్రీశైలంలో నీళ్లున్నా... రైతుల గుండెల్లో మంటలా?లిలి రాయలసీమ ప్రాంత ప్రాజెక్టు అయిన శ్రీశైలంలో ఏకంగా 175 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నప్పటికీ, దిగువకు నీటిని విడుదల చేయకుండా రోజులు గడుపుతుంటే రైతాంగం ఎలా తట్టుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు లేక, సాగునీరు అందక రైతులు, ప్రజలు, పశువులు అల్లాడిపోతున్నాయన్నారు.

సెప్టెంబర్ 15 నుండి ప్రారంభమయ్యే రబీ సీజన్ లో 100 రోజుల పంటలు సాగు చేసుకోవడానికి వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. నాడు కమతాల్లో చెమటోడ్చి దేశానికే అన్నం పెట్టిన రైతు... నేడు హక్కుల కోసం, ప్రాణాధారమైన నీటి కోసం రోడ్డెక్కితే వేధింపులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం? రైతులపై, వారికి అండగా నిలిచిన ప్రజాప్రతినిధులపై బనాయించిన అక్రమ కేసులను జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం వెంటనే, బేషరతుగా ఉపసంహరించుకోవాలని కోరారు. కక్షసాధింపు చర్యలు మాని, తక్షణమే దిగువకు సాగు, తాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని, రాయలసీమను కరువు కోరల నుండి కాపాడాలని నంది రైతు సమాఖ్య ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు!

శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్‌లో

ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 3 (నంది పత్రిక)

నంద్యాల బాలాజీ కాంప్లెక్స్‌లోని శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సుధాకర్, చైర్‌పర్సన్ రమ్యారెడ్డి, ప్రిన్సిపాల్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు, యశోదమ్మ తదితర పాత్రలలో సంప్రదాయ వస్త్రధారణతో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల ముద్దుముద్దు వేషధారణలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను ప్రతిబింబించేలా కృష్ణుని జీవిత చరిత్ర, కోలాటం, నృత్యాలు, స్కిట్లు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో చక్కగా ప్రదర్శించారు. ప్రతి ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే భగవద్గీత శ్లోకాలపై చిన్నారులకు పోటీ నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పోటీ తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రమ్యారెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు భగవద్గీత శ్లోకాల వంటి పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన మరియు గౌరవం పెంపొందుతాయని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితంలోని వివిధ సంఘటనలను ఉదాహరణలుగా వివరిస్తూ, ఆయన బోధనలు నేటి విద్యార్థులకు కూడా ఎంతో విలువైనవని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముగింపుగా చిన్నారులైన శ్రీకృష్ణులు, గోపికలు ఉత్సాహంగా పాల్గొన్న ఉట్టి కొట్టే వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల సందడి, ఉత్సాహంతో కార్యక్రమ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఆధ్యాత్మికత, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విద్యార్థుల ప్రతిభను సమన్వయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

చెరువులో దొంగలు పడ్డారు..

నిబంధనలకు తిలోదకాలు...
చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు....
పార్టీలు మారినా ఎర్రమట్టి ఎవరికి వారే దోచుకోవడమే.
ప్రతియేటా అన్ని శాఖల అధికారులకు మామూళ్లు.
నంద్యాల జిల్లా అయినా అధికారుల స్పందన కరవు.
నంద్యాల,మహానందిమండలాల్లో ఎర్రమట్టి,మట్టి,మొరుసు మాఫియా యదేచ్ఛగా తవ్వకాలు.

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 3 (నంది పత్రిక))

నంద్యాల జిల్లా పేరుకే అన్నది నిజం.నంద్యాల జిల్లాలో ఎర్రమట్టి,మట్టి,మొరుసు మాఫియా నిరంతరం దోచుకుంటున్న అధికారులు మామూళ్ల మత్తులో తనికీలు,దాడులు చేయడంలో విఫలం అవుతున్నారు.గతంలో రాత్రివేళల్లో గుట్టు చప్పుడు కాకుండా తరలించేవారు.ఇప్పుడు యదేచ్ఛగా తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రభుత్వం ఒక వైపు దోపిడి,అన్యాయాలు సహించం అని చెప్పుకుంటుంది. పేకాటా,మట్కానాటు సారా అక్రమ రవాణా,శివారు ప్రాంతాల్లో మద్యం బాబులు ఆటలు కట్టించడానికి పోలీసులు డ్రోన్ కెమెరాల ద్వారా పట్టుకుంటున్న విషయం తెలిసిందే.మద్యం కొనుగోలు చేసి సరైన వసతి లేక దూరప్రాంతాల్లో త్రాగే వారిని పట్టుకోవడం మంచి పనే .ప్రభుత్వ సంపద ,అటవీ సంపద,చెరువు,కుంటలు అక్రమంగా కాసింత అనుమతులు తీసుకొని ఏటా కోట్లు సంపాదిస్తున్న వారి ఆటలు కట్టించడం లో అధికారులు విఫలం అవుతున్నారు.నంద్యాల మండలం అయ్యలూరు, కానాల ,రాయపాడు,పుసులూరు, భీమవరం, కుందూ లో నిత్యం మట్టి,మొరుసు తరలింపులు,మహానంది మండలంలో పలుప్రాంతాల్లో ఎర్ర మట్టి తరలించే ప్రాంతాలు చిన్న పిల్ల వాడిని అడిగినా చాలా చక్కగా చెపుతారు.కళ్ళ ముందే ఇంత జరుగుతున్న విషయాన్ని అధికారులు ఆ ప్రాంతాలపై డ్రోన్ కెమెరాల ఆధారంగా మాఫియా ఆగడాలు అరకట్టకపోవడంలో అంతర్యం ఎవరిని అడిగినా అదే అని చెపుతారు. టీడీపీ,వైసిపి ఏ ప్రభుత్వాలు వచ్చినా షరా మామూలే అని ప్రజలు పేర్కొంటున్నారు.ప్రశ్నిస్తే దాడులు,బెదిరింపులు పాల్పడుతున్నారు.మీడియా సైతం అక్కడికి వెళ్లి ఫోటోలు ,వీడియోలు తీయాలన్న ప్రవేటు వ్యక్తుల పహరా మధ్య రాడ్లు పెట్టుకొని ఉండడంతో ఎవరూ సహసించలేకపోతున్నారు.డబ్బు,పలుకుబడి,రాజకీయ అండ,ఉండడంతో వార్త రాస్తే ఎక్కడ దాడి చేసి చంపుతారనే భయంతో వార్తలు రాయలేకపోతున్నారు.పొరపాటున సోషల్ మీడియా,గ్రూపుల్లో పెట్టిన వెంటనే బెదిరింపు కాల్స్ వస్తుండడంతో ఒకటి,రెండు సార్లు రాసి మనకెందుకులే, అధికారులు సైలెంట్ ఉన్నారు అని అనుకుంటున్నారు కొందరు.ఈ నేపధ్యంలోనే మహానంది మండలం గోపవరం గ్రామంలోని భైరవాణి చెరువు నుండి దాదాపు 14 మంది గ్రామస్తుల అవసరాల నిమిత్తం అధికారుల నుండి అనుమతులు తీసుకొని, వారి నుండి ఒక ట్రాక్టర్ కు లోడింగ్ నిమిత్తం 500 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తూ గత వారం రోజులుగా దాదాపుగా మూడు వేల ట్రాక్టర్ల మట్టిని తవ్వడం జరిగింది... అలాగే నిన్న అర్ధరాత్రి పూట దాదాపుగా 100 టిప్పర్ల ఎర్రమట్టిని అయ్యలూరు గ్రామంలోని ఇటుకల బట్టీలకు అక్రమంగా తరలించి దాదాపు 14 లక్షల రూపాయలు విలువచేసే ఎర్రమట్టిని దోచుకు తింటున్నా ఎలాంటి తనిఖీలు, నిబంధనలు లేకుండా అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండడం గ్రామం లో పలు విమర్శలకు దారి తీస్తున్నాయి.కనీసం ప్రసార మాధ్యమాల్లో వచ్చిన తర్వాత అయినా అధికారుల్లో చలనం లేకపోగా అధికారులను వివరణ అడిగితే నిత్యం చెప్పే మాట మా దృష్టికి రాలేదు అని చెపుతూ అధికారులను ఎవరూ ప్రశ్నిస్తే వారి వివరాలు సైతం మాఫియా కు కొందరు అధికారులు చేరవేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నంద్యాల,మహానంది మండలాల్లో అధికారులు,కొందరు ద్వితీయ స్తాయి నేతలు,మట్టి తరలించేవారు కోట్లు సంపాదిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికారులు పట్టించుకోరు కాబట్టి ధైర్యం ఉంటే ఏమైనా చూసుకోవచ్చు.ధైర్యే సాహసే లక్ష్మీ అని పెద్దలు ఊరికే అన్నారా.డబ్బు ఊరికే రాదు కదా.



విలువలను మింగేస్తున్న అశ్లీల ప్రవాహం

తల చెడినా తత్వం చెడకూడదన్నది పెద్దల మాట.

నంది పత్రిక:మనసులో మంచి తనం, ఆలోచనల్లో వివేకం, మాటల్లో సంస్కారం ఉంటేనే వ్యక్తి, సమాజం అభివృద్ధి చెందుతాయి.అయితే నేటి సాంకేతిక యుగంలో అశ్లీల కంటెంట్ విస్తరణ ఆందోళన కలిగిస్తోంది. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా, ఓటీటీ లు, వివిధ వెబ్‌సైట్ల ద్వారా అసభ్యకర దృశ్యాలు సులభంగా అందుబా టు లోకి వస్తున్నాయి. ముఖ్యంగా చిన్నా రులు, యువతపై వీటి ప్రభావం తీవ్రంగా ఉండటం ఆందోళనకరం.అశ్లీల కంటెంట్‌కు అలవాటు పడటం వల్ల ఆలోచనా విధానంలో మార్పులు, దూకుడు స్వభావం, వికృత ప్రవర్తన పెరిగే ప్రమాదం ఉంది.కొంతమంది వాటిని అనుకరిస్తూ మహిళలు, చిన్నారులపై వేధింపులకు, లైంగిక నేరాలకు పాల్పడుతున్న ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయి.సోషల్ మీడియా అల్గారిథమ్‌లు కూడా ఒకసారి ఆసక్తి చూపిన కంటెంట్‌ను పదేపదే చూపిస్తూ యువతను ఆకర్షిస్తున్నాయి.దీంతో తెలియకుండానే ఎంతోమంది అశ్లీలత అనే ప్రమాదకర వలలో చిక్కుకుంటున్నారు.ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు; కుటుంబ వ్యవస్థ, సామాజిక విలువలకు కూడా ముప్పుగా మారుతోంది.అందువల్ల అశ్లీల వెబ్‌సైట్లు, యాప్‌లపై ప్రభుత్వం సమర్థవంతమైన నియంత్రణను కొనసాగించాలి.హరిప్రసాద్ దూపాటి సామాజిక విశ్లేషకుడు । సమాచార హక్కు ఉద్యమ నేత । సీనియర్ ఫ్యాకల్టీ । అనుదీప్ ఫౌండేషన్ నైపుణ్య & వృత్తి అభివృద్ధి కేంద్రం × షాపూర్ నగర్, హైదరాబాద్.

కుందూ, కర్నూలు కడప కాలువలకు 1000 క్యూ సెక్కుల నీరు విడుదల

బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 3: తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కర్నూల్ కడప కాలువతోపాటు, కుందూ నదికి 1000 క్యూసెక్కుల నీటిని అధికారులు వదిలారు. బానక చెర్ల రెగ్యులేటర్ ద్వార బుధవారం 1000 క్యూసెక్కుల నీరు వదిలితే, రాత్రికి బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంతజూటూరు పికప్ ఆనకట్ట వద్దకు నీరు చేరుకుంది. బుధవారం అర్ధరాత్రి నుండి 1000కి చెక్కుల నీటిని అటుకుందుకు ఇటు కేసి కాలువకు వదలడం జరిగింది. కర్నూలు కడప కాలువలో ప్రస్తుతం ఆరు అడుగుల లోతులో నీరు ప్రవహిస్తూ ఉందని రైతులు పేర్కొంటున్నారు. ప్రజల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలువకు నీరు వదలడం జరుగుతుందని రెండు రోజుల క్రితం ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ ప్రకటించడం జరిగింది. ఈ మేరకు కేసి కుందూ నదులకు నీరు వదలడం జరిగింది. కర్నూలు కడప కాలువకు నీరు వదలడం ద్వారా, కాలువలో వెంట ఉన్న బోర్లు రీఛార్జి అయ్యే అవకాశం ఉంది. సాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని అధికారులు నీళ్లు వదిలినప్పటికీ, 40 రోజులుగా ఎండిపోతున్న వరి పొలాలకు రైతులు నీళ్లు పారించుకునే అవకాశం కూడా ఏర్పడింది. కర్నూల్ కడప కాల్వలో, కుందూ నదిలో నీటి గలగలల సవ్వడులతో రైతులు ఆనంద పడిపోతున్నారు. కుందూ నది పరివాహక ప్రాంతం వెంట చాలామంది రైతులు వరిని సాగు చేయడం జరిగింది. అటు తాగే నీటికి, ఇటు రైతు పొలాలకు నీరు సమృద్ధిగా లభించే అవకాశం ఏర్పడింది. పది రోజుల క్రితమే బానకచర్ల ద్వారా సంత జూటూరు పిక్ అప్ ఆనకట్ట మీదుగా 500 క్యూసెక్కుల నీటిని అధికారులు కుందు నదికి వదలడం జరిగింది. ఐదు రోజుల క్రితమే తర్వాత నీటిని నిలిపివేయడం జరిగింది. ప్రజల తాగునీటి అవసరాలతో పాటు, త్వరలో వినాయక ఉత్సవాలు జరిగే పరిస్థితి ఉంది కాబట్టి, నిమజ్జన కార్యక్రమాలకు కూడా నీటి కొరత ఉందన్న ముందుచూపుతో అధికారులు కుందూ నదికి కూడా నీరు వదలడం జరిగింది.

ఆత్మనిర్భరతపై

భోజనం, పరమటూరు గ్రామాలలో అవగాహన సదస్సులు

బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 3 :నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమతుల్య పోషక యాజమాన్యాన్ని రైతులు పాటించాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ సూచించారు. గురువారం మండల పరిధిలోని భోజనం పరమటూరు గ్రామాలలో రైతులకు నూనె గింజల జాతీయ మిషన్- ఆత్మనిర్భారత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. సమతుల్య పోషక యాజమాన్యం ద్వారా పంటలకు కావాలసిన అన్ని రకాల పోషకాలను సరైన నిష్పత్తి సరైన సమయం, సరైన పద్ధతిలో జరుగుతుందన్నారు. దీని వల్ల నేల సారం దెబ్బతినకుండా స్థిరమైన, అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత ఆత్మనిర్భారత మరియు సోయా చిక్కుడు నూనె గింజల జాతీయ మిషన్లో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు.

సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంట విత్తనాల పంపిణీ 80 శాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు ఏఓ పవన్ కుమార్ తెలిపారు.తక్కువ నీటిని వినియోగించే మినుము, కొర్ర వంటి ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు 80 శాతం సబ్సిడీపై అన్ని రైతు సేవా కేం ద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఏఓ తెలిపారు. మండలానికి మినుము,కొర్ర విత్తనాలు కలిపి 75 క్వింటాళ్ల కేటాయింపు జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం పంట వేయని రైతులు ఆధార్, పొలం పాసు పుస్తకం వివరాలను ఆర్ఎస్కే సిబ్బందికి అందజేసి రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మినుము 4 కిలోల ప్యాకెట్ రూ.104, కొర్ర 4 కిలోల ప్యాకెట్ రూ.24కు సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్లు తెలి పారు. సాగు చేసిన పంటలను ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నారు. పంట బీమా, ఎరువులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇన్పుట్ సబ్సిడీ తదితర ప్రయోజనాలు పొందేందుకు ఈ-పంట నమోదుతో పాటు ఈ-కేవైసీ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, స్వర్ణ గ్రామ సెక్రెటరీ ప్రసన్న పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎల్‌నినో పేరుతో రాయలసీమకు నీళ్లు నిరాకరిస్తారా?

క్యారీ ఓవర్ నీటి గోల్మాల్.. ఎందుకీ నిర్లక్ష్యం? (39.26 టీఎంసీలకే జలాశయాన్ని ఎందుకు పరిమితం చేశారు?)

రాయలసీమ నీటి హక్కుపై ఎమ్మెల్యేల మౌనం..ఎందుకీ నిస్సహాయత?

నీళ్లు దానం కాదు... రాయలసీమకు అది జన్మహక్కు!

శ్రీశైలం జలాశయాన్ని ఖాళీ చేసిందెవరు?

అధికార పక్ష ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలి.

రాయలసీమ ప్రజా ప్రతినిధులకు బొజ్జా దశరథరామిరెడ్డి సూటి ప్రశ్నలు

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 3 (నంది పత్రిక) ప్రకృతి ప్రతి సంవత్సరం ఓకే విధంగా స్పందించదనీ.. కృష్ణా జలాలు సమృద్ధిగా వచ్చిన సంవత్సరాలలో శ్రీశైలం జలాశయంలో క్యారీ ఓవర్ నీటిని నిల్వ చేసుకోవాలని ట్రిబ్యునల్ నిర్దేశించినా, గత సంవత్సరంలో 2259 టిఎంసిల కృష్ణా జలాలు వచ్చినా మే 31, 2026 నాటికి జలాశయాన్ని 817.80 అడుగులకు, 39.26 టీఎంసీలకు ఎందుకు తీసుకువచ్చారో అధికార పక్ష ఎమ్మెల్యేలు రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు.

గురువారం నంద్యాల సమితి ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత 12 ఏళ్లుగా శ్రీశైలం జలాశయ విధివిధానాలను అమలు చేయాలని రాయలసీమ ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, అవి అమలై ఉంటే మే 31 నాటికి సుమారు 872 అడుగుల వద్ద 150 టీఎంసీల నీరు నిల్వ ఉండేదని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి అధికార పక్ష ఎమ్మెల్యేలకు ఐదు సూటి ప్రశ్నలను సంధించారు.

1. క్యారీ ఓవర్ నీరు ఎందుకు నిల్వ చేయలేదు?

ఎల్‌నినో లాంటి తక్కువ కృష్ణా ప్రవాహాల పరిస్థితులు ముందే తెలిసినప్పటికీ, కృష్ణా జలాలు సమృద్ధిగా వచ్చిన సంవత్సరాల్లో శ్రీశైలం జలాశయంలో క్యారీ ఓవర్ నీటిని నిల్వ చేయకుండా 39.26 టీఎంసీలకు ఎందుకు తీసుకువచ్చారు?

2. శ్రీశైలం నీటిని విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఎందుకు తరలించారు?

శ్రీశైలం ఎడమగట్టు ద్వారా 56.83 టీఎంసీలు, కుడిగట్టు ద్వారా 12.23 టీఎంసీలు – మొత్తం 67.96 టీఎంసీలు విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్ కు తరలిస్తూ, జలాశయం ఖాళీ చేస్తుంటే ఎందుకు ప్రభుత్వ చర్యలను పశ్నించలేదు?

3. రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఎందుకు ఇవ్వలేదు?

శ్రీశైలానికి కర్ణాటక, మహారాష్ట్రల వర్షాల ద్వారా సుమారు 211 టీఎంసీల నీరు చేరినా, కేసి కెనాల్, ఎస్సార్బీసి, తెలుగుగంగ, గాలేరు–నగరి, హంద్రీ–నీవా ఆయకట్టు చెరువులు, కుంటలకు నీరు అందించడంలో ఎందుకు జాప్యం చేశారు?

4. కృష్ణా డెల్టా కోసం శ్రీశైలం నీటి తరలింపును ఎందుకు అడ్డుకోలేదు?

పట్టిసీమ, పులిచింతల అందుబాటులో ఉన్నప్పటికీ కృష్ణా డెల్టా లో వరి పంట కోసం శ్రీశైలం జలాశయం నుంచి 15 టీఎంసీల నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండెంట్ పెట్టడాన్ని ఎందుకు అడ్డుకోలేదు? తాగునీటి అవసరాలు ఉన్నాయని చెబుతూ రాయలసీమ నీటిపై మాత్రం ఎందుకు ఆంక్షలు?

5. రాయలసీమకు నీటి హక్కుపై ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా సాగర్‌కు చేరే నీటిని ఆంధ్రప్రదేశ్ కూడా వినియోగిస్తుందని జలవనరుల శాఖ మంత్రి ప్రకటించిన నేపథ్యంలో, శ్రీశైలం జలాశయం అడుగంటితే రాయలసీమకు సాగునీరు, తాగునీరు అందడం కష్టమవుతుందని ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయలేదు?

రాయలసీమకు నీరు దానం కాదు.. హక్కు

ఒకవైపు రాయలసీమకు ఆరుతడి పంటలకు నీరు అందిస్తామని ప్రచారం చేస్తూ, మరోవైపు తాగునీటికి కూడా ఇబ్బందులు కలిగే పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టం చేయాలీ అని బొజ్జా డిమాండ్ చేసారు ఎల్‌నినోను సాకుగా చూపకుండా శ్రీశైలం జలాశయ విధివిధానాలను అమలు చేస్తూ, త్రాగునీరు, సాగునీటికి ప్రాధాన్యతను ఇచ్చి రాయలసీమ ప్రాజెక్టుల ఆయకట్టుకు, చెరువులు, కుంటలకు తక్షణమే అందించాలని బొజ్జా కోరారు. అధికార పక్ష ఎమ్మెల్యేలు ఈ ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో పాటు, రాయలసీమ సాగునీటి సమస్యలను ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని బొజ్జా దశరథ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలి.

బేతంచెర్ల సెప్టెంబర్ 3 (నంది పత్రిక). నిత్యా వసర సరుకుల ధరలను నియంత్రించాలి అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై. ఎల్లయ్య, వి. సుబ్బారాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని బేతంచర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి. రామాంజనేయులు అధ్యక్షతన గురువారం రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సామాన్యులకు నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించి, పరిపాలనను అభివృద్ధి బాటలో నడిపిస్తామని ప్రగల్భాలు పలికి గద్దె నెక్కిన తర్వాత ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని వారు విమర్శించారు. ప్రస్తుతం సమాజంలో బియ్యము 3,వేల 2 వందల రూపాయలు,చక్కెరఒక కిలో 75 రూపాయలు, కందిపప్పు 130 రూపాయలు నుండి 150 రూపాయలు, బెల్లం కేజీ 80 నుండి 100 రూపాయల దాకా, ధరలు విపరీతంగా పెరిగాయి.అంతే గాకుండా వంట సామాగ్రిఅయిన పప్పు, ఉప్పు నూనె వంటివి సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ఈ రోజులలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు ఏదైనా శుభకార్యము జరుపు కోవాలంటే,అప్పుల పాలు కావాల్సిందేనని వారన్నారు. భవిష్యత్తులో నిత్యవసర సరుకులు ఇంకా రెట్టింపు అవకాశాలు ఉన్నాయని, ప్రజలు వాపోతున్నారని వారన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, రోజు రోజుకు పెరిగి పోవుతున్న నిత్యవసర సరుకులు ధరలను నియంత్రించ డానికి తగిన చర్యలు చేపట్టి, ప్రజలకు ఊరట కల్పించాలని, లేని పక్షంలో ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, సామాన్య,మధ్య తరగతి ప్రజలను కలుపుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డోన్ శివరాం కె.రామకృష్ణ, రామళ్లకోట మద్దయ్య, జె.శ్రీనివాసులు, బి.పెద్దయ్య,కె.కొట్టాల రామాంజనేయులు, టింగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరు మండలంలో గ్రామసభలు ప్రారంభం

బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 3: రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు గాను ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తూ ఉంది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎస్సీ బీసీ ఎస్టీలను గుర్తించేందుకుగాను గ్రామాలలో గ్రామసభలను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రత్యేక అధికారులు గ్రామసభలను నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్ జాబితాలకు సంబంధించి, ఓటర్లను గుర్తించేందుకు విలువ గ్రామసభలు నిర్వహించారు. రిజర్వేషన్ల జాబితాను గ్రామసభలలో చదివి వినిపించారు. ఇందుకు ఏదైనా అభ్యంతరాలు ఉంటే, పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. బండి ఆత్మకూరు గ్రామసభలో తహసిల్దార్ పద్మావతమ్మ కార్యదర్శి రాజశేఖర్ గ్రామ సభను నిర్వహించారు. నారాయణపురం చిన్నదేవళా పురం గ్రామాలలో ప్రత్యేక అధికారి శ్యామలమ్మ గ్రామ సభలను నిర్వహించి జాబితాను వివరించారు. గ్రామసభలలో ఆయా పార్టీకి చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులంతా తమకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం వీలు కల్పించిందని అధికారులు గ్రామ సభలో ప్రజలకు వివరించారు.

జమ్మలమడుగు రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జేసీ డా. నిధీమీనా లతోకలిసి జమ్మలమడుగు మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ సమావేశం

కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 3 నంది పత్రిక జమ్మలమడుగు పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జమ్మలమడుగు మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జమ్మలమడుగు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించమన్నారు. సమీక్షించారు. ప్రస్తుతం పట్టణానికి రోజుకు 7.14 మిలియన్ లీటర్ల నీటి అవసరం ఉండగా, అంతే పరిమాణంలో సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. మైలవరం, పెన్నా నదులను నీటి వనరులుగా వినియోగిస్తున్న నేపథ్యంలో నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అమృత్ 2.0 కింద మంజూరైన తాగునీటి అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. పనులను వెంటనే ప్రారంభించి, క్షేత్రస్థాయిలో పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని నీటి నిల్వ ట్యాంకులు, పైపులైన్లు, సరఫరా వ్యవస్థలను ఎప్పటికప్పుడు పరిశీలించి లోపాలను సరిచేయాలని సూచించారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం జమ్మలమడుగు మున్సిపాలిటీకి మంజూరు చేసిన రూ.25 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, పార్కు అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పట్టణంలో ప్రస్తుతం 68.23 కిలోమీటర్ల డ్రైనేజీ వ్యవస్థ మాత్రమే ఉండగా, 207.84 కిలోమీటర్ల మేర అవసరం ఉన్నందున ప్రాధాన్యతా క్రమంలో డ్రైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రోజుకు సుమారు 22 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్న నేపథ్యంలో చెత్త సేకరణ, తరలింపు, తడిపొడి చెత్త వేరు చేయడం వంటి ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పదార్థాల పునర్వినియోగ కేంద్రం పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు, మురుగునీటి శుద్ధి కేంద్రం మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

వీధి దీపాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులు, కూడళ్లు, నివాస ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పూర్తిస్థాయిలో వెలుతురు ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే పెద్దపసుపుల రోడ్డులో నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతిపైనా కలెక్టర్ సమీక్షించారు. ఎన్టీఆర్ గృహ పథకం కింద నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసేలా లబ్ధిదారులతో సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించారు. గృహ లేఅవుట్లలో నీరు, రహదారులు, డ్రైనేజీతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, దుకాణ గదుల వంటి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పట్టణ ప్రణాళికలో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ, భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటాలని, ప్రతి మొక్కకు కుడా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీరందించాలన్నారు. పట్టణ విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతిపాదించిన రూ.60 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, వీధి వ్యాపారులకు అవసరమైన సహకారం అందేలా మెప్మా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, గృహ నిర్మాణం, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధి పనులన్నింటికీ స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, శాఖల మధ్య సమన్వయంతో నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధితో పాటు సమీప గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం తదితర అన్ని రకాల మౌలిక వసతులను సమకూర్చేందుకు సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. జమ్మలమడుగు జెడ్పీ మెయిన్ పాఠశాలతో పాటు తాళ్లప్రొద్దుటూరు, కొండాపురం ఉన్నత పాఠశాలలను అన్ని సౌకర్యాలతో ఆదర్శ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు అందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

జమ్మలమడుగు అభివృద్ధికి పూర్తి సహకారం : ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జమ్మలమడుగు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి ప్రజలకు నిత్యావసరమైన అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు, నిధుల సమీకరణలో జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు స్థానిక నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, డిపివో రామకృష్ణ, రరెవెన్యూ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుధ్యం, విద్యుత్, గృహ నిర్మాణ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేకున్నా ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఫాదర్ సునీల్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి:

- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్.

పోరుమామిళ్ల,సెప్టెంబర్ 3(నంది పత్రిక): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి విద్యా అర్హత లేకున్నా పోరుమామిళ్ల లోని హోలీ రోసరి స్కూల్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఫాదర్ సునీల్ కుమార్ పై విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో కడప జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.... పోరుమామిళ్ల మండల కేంద్రంలో ఆర్.సి.యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోలీ రోసరి స్కూల్ లో ఎలాంటి విద్యార్హతలు లేకున్నా ఫాదర్ సునీల్ కుమార్ గారు ప్రిన్సిపాల్ గా వ్యవహరించడం చట్ట విరుద్ధమన్నారు. విద్యార్థుల టీ.సీ లు మరియు ఐ.డి కార్డులలో సైతం ప్రినిపాల్ హోదాలో సంతకం పెట్టడం దారుణమన్నారు. దీనినిబట్టి చూస్తే పాఠశాల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు అన్నారు. రెండురోజుల క్రితం ఫాదర్ సునీల్ కుమార్ గారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తాను ప్రిన్సిపాల్ ని కాదని కేవలం పాఠశాల కరస్పాండెంట్ ని అని చెప్పడం జరిగిందని మరి అలాంటప్పుడు విద్యార్థుల టి.సి లపై ప్రిన్సిపాల్ గా ఎలా సంతకం పెడతారని వారు ప్రశ్నించారు. గురువుగా అందరికి ఆదర్శంగా ఉండాల్సినవారే ఇలా అప్పుడ్డాలు చెప్పడం ఏంటని వారు ప్రశ్నించారు. ఎలాంటి విద్యార్హత లేకున్నా విద్యాశాఖ అధికారులను మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఫాదర్ సునీల్ కుమార్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు జీవన్, కుమార్, చైతన్య లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలకం:

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూల్ సిటీ నంది పత్రిక ఆదోని మండలం మండగిరి పంచాయతీ గ్రామం లో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభకు ముఖ్యఅతిథులుగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ , డి యల్ పి ఓ తిక్కమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులతో చర్చించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు చూపించవచ్చని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విట్ట రమేష్ ,పంచాయతీ అధికారులు సురేష్, శ్రీను, టీడీపీ నాయకులు ఎక్స్ ఎంపీపీ మురళి, శ్రీనివాస్ చౌదరి, బాబురావు, అనిమిరెడ్డి, సాదిక్ వలి, దేవేంద్ర, ఉపేంద్ర, లక్ష్మన్న కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

సామూహిక పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసుకోవాలి.

రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 03 (నంది పత్రిక): మండలంలోని ఆయా గ్రామాలలో సామూహిక పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో పాడుపు సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితు పరిస్థితులను అధిగమించేందుకు రుద్రవరం మండలంలో పశుగ్రాస కొరత రానీయకుండా పాడుపు గ్రూపుల సహకారంతో సామూహిక పశుగ్రాస క్షేత్రాలను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండలంలో ని ఎస్ హెచ్ జి గ్రూపు ద్వారా పశుగ్రాసాన్ని సాగు చేయవలసిందిగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలియజేశారు మండలానికి 176 ఎకరాల లో పశుగ్రాస క్షేత్రాలకు అవకాశం లభించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలమూరు పశువైద్యాధికారిని డాక్టర్ ఆర్ నాగ ప్రసన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

బనగానపల్లె సెప్టెంబర్3నందిపత్రిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, బనగానపల్లెలో నూతనంగా కళాశాలలో చేరిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులను స్వాగతిస్తూ గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి . రాజిక సత్యప్రపూర్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కళాశాలలో లభించే విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.అధ్యాపకులు మాట్లాడుతూ నూతన విద్యార్థులకు కళాశాల వాతావరణం, విద్యా విధానం మరియు భవిష్యత్ అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకునేందుకు విద్యతో పాటు సాంస్కృతిక మరియు ఇతర సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహమ్మద్ ప్రవక్త జీవితం మానవాళికి శాంతి, సమానత్వం, సోదరభావానికి మార్గదర్శకం

డీసీసీ కార్యాలయంలో ఘనంగా మిలాద్ ఉన్ నబి ప్రత్యేక సమావేశం డిసిసి అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో హజ్రత్ మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవిత చరిత్ర, బోధనలు మరియు మానవాళికి వారు అందించిన శాంతి, సోదరభావం, సమానత్వం, సామాజిక న్యాయం సందేశాలపై మిలాద్ ఉన్ నబీ మాసం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ, హజ్రత్ మహమ్మద్ ప్రవక్త వారి జీవితం ప్రతి ఒక్కరికీ సత్యం, నిజాయితీ, కరుణ, క్షమాగుణం మరియు మానవతా విలువలను నేర్పుతుందని అన్నారు. “అల్–అమీన్”గా విశ్వసనీయతకు ప్రతీక అని క్రీ.శ. 570లో మక్కా నగరంలో ఖురైష్ వంశంలో జన్మించిన మహమ్మద్ ప్రవక్త చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయినా, సత్యం మరియు నిజాయితీకి కట్టుబడి జీవించారని తెలిపారు. ఆయన విశ్వసనీయతకు ప్రతీకగా ప్రజలచే“అల్–అమీన్” (నమ్మకస్తుడు)లిలి గా పిలువబడ్డారని పేర్కొన్నారు.సమానత్వం, సామాజిక న్యాయమే ప్రధాన సందేశం. 40 సంవత్సరాల వయసులో హిరా గుహలో దైవవాణి పొందిన అనంతరం ఏకదైవారాధనతో పాటు మానవ సమానత్వం, కరుణ, సామాజిక న్యాయం వంటి విలువలను బోధించారని తెలిపారు.

కులం, మతం, రంగు, ధనికపేద అనే భేదాలు లేకుండా మానవులంతా సమానమేనని ఆయన చాటిచెప్పారని, స్త్రీల హక్కులు, అనాథల సంరక్షణ, అణగారిన వర్గాల గౌరవం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ముఖ్య అతిథి మౌలానా సయ్యద్ ముభాషీర్ పాషా ఖాద్రి మాట్లాడుతూ యువతకు మామ జీవితం ఆదర్శమని క్రీ.శ. 622లో మక్కా నుండి మదీనాకు హిజ్రత్ చేసి, అక్కడ సమానత్వం, పరస్పర గౌరవం, సామాజిక బాధ్యతల ఆధారంగా సమాజ నిర్మాణానికి మార్గం చూపారని అన్నారు. ఆయన జీవితం యువతకు సత్యం, నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడే తత్వం మరియు మానవతా విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు.మతాల మధ్య ద్వేషాలకు తావులేకుండా శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం మరియు సామరస్యంతో కూడిన సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సమావేశం ద్వారా పిలుపునిచ్చారు. అనంతరం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త వారి జీవితం, బోధనలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని, ఆయన చూపిన మానవతా మార్గం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూర్తుజ ఖాద్రి, అబ్దుర్ రెహమాన్, ఎమ్మిగనూరు కోఆర్డినేటర్ ఎం కాసిం వలి, సుల్తాన్ బాషా, అబ్దుల్ సయ్యద్ సర్దార్ భాష సయ్యద్ ఉస్మాన్ ఫీర్ ఖాద్రి సయ్యద్ మీర్ షా ఖాద్రి, సయ్యద్ మూస ఖాద్రీ, కుదుతుల్లా ఖాద్రి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, సయ్యద్ ఖాద్రి పాషా, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై, మైనార్టీ సెల్ రాష్ట్ర సెక్రెటరీ వసి బాషా, రియాజుద్దీన్, విజయ భాస్కర్, వసీం హుస్సేన్ పాల్గొన్నారు.

సాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి నిమ్మల సానుకూల హామీ

బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 3:రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నంద్యాల జిల్లాలో రైతులు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, జిల్లా ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా ఇంచార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్,రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర రెడ్డి ,కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గౌరు చరితా రెడ్డి , గిత్త జయసూర్య ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి, వర్షాలు సకాలంలో లేకపోవడంతో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి అవసరమైన నీటిని విడుదల చేయాలని కోరారు. రైతులు మరియు జిల్లా ప్రజల త్రాగు నీరు సమస్యపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, రైతులకు సాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం,ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుంది...

పలివెలలో 161 మందికి రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలను అందజేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

కొత్తపేట బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 3 నంది పత్రిక రాష్ట్ర అభివృద్ధి కోసం,ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. దీనికి నిదర్శనం కళ్ళ ముందు కనిపిస్తున్న అభివృద్ధి,సంక్షేమాలేనని నొక్కి వక్కాణించారు. గురువారం పలివెలలో ఆయన 161 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యనారాయణ, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి,కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. లబ్ధిదారులకు రెండు సెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలను పొజిషన్స్ చూపించి అందజేశారు. ప్రజలందరి ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడుతుందన్నారు. పలివెలలో ఇళ్ల పట్టాల పంపిణీ అంశంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుర్మార్గాలను ఆయన కళ్ళకు కట్టినట్లు వివరించారు. 2009 లో పట్టాలు అందించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు రెండు సెంట్లు అందకుండా చేయడం నిమిత్తం, ఇష్టానుసారంగా వాళ్లకు నచ్చిన వాళ్లకు ఇవ్వడం కోసం రెండు సెంట్లు రద్దు చేసి సెంటున్నర, సెంటు పావు మాత్రమే కొత్తగా పట్టాలు ఇవ్వాలని ప్రయత్నం చేశారని, తెలుగుదేశం నాయకులు ఈ అంశంపై పోరాడి జైలుకు కూడా వెళ్లారని, హైకోర్టుకు వెళ్లి కేసు వేసి విజయం సాధించారని పేర్కొన్నారు. నేడు లబ్ధిదారులకు 2సెంట్ల చొప్పున 161 మందికి పొజిషన్స్ చూపించడం జరిగిందన్నారు. ఇది ఆనాడు పలివెల నాయకులు చేసిన పోరాటానికి లభించిన విజయమన్నారు.ఇప్పుడు ఇచ్చిన స్థలాల్లో ఎవరు ఇల్లు నిర్మించుకుందామనుకున్నా వెంటనే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. వెంటనే విద్యుత్ సదుపాయం ఉచితంగా కల్పిస్తామని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారని విమర్శించారు. ఏడాదికి 250 చొప్పున కాకుండా ఒకేసారి చెప్పింది చెప్పినట్లుగా పింఛన్ల మొత్తాన్ని రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచామని, దివ్యాంగుల పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.6 వేలు చేసామన్నారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు జమ చేసామన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల ఇబ్బందులను తీర్చి ప్రశాంతమైన పాలన అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మూడు లక్షల నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు.

ఆడబిడ్డ నిధి అమలు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారన్నారు.

పాత ప్రాజెక్టులపై క్రెడిట్ కొట్టే యత్నం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కొత్తగా పనులేమీ చేపట్టకుండా, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతోందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ వేదికగా ఆయన స్పందించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తూ, వాటిని పోలవరం ప్రాజెక్టు జలాలుగా చూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. పురుషోత్తపట్నం పంపులు కానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినవి కావని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో కొత్తగా ఎటువంటి పనులు చేపట్టకుండా, గతంలో పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందాలని ప్రభుత్వం ఆరాటపడుతోందని జగన్ ఆక్షేపించారు. ప్రజాధనంతో ప్రాజెక్టుల వద్ద ప్రచార కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు నిర్వహించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.

మాజీ ముఖ్యమంత్రికి ఆత్మీయ స్వాగతం

బనగానపల్లె సెప్టెంబర్ 3 నందిపత్రిక కర్నూలు పట్టణంలోని ఎస్టీబిసి గ్రౌండ్ వద్ద గురువారం జరిగిన కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చిన ఆయనకు మాజీ శాసన సభ్యులు ఎస్వి మోహనరెడ్డి బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా ఆయనను ఆహ్వానించారు.

గ్రామల అభివృద్ధిలో ప్రతి ఓటు కీలకం

- ఎంపిడిఓ మేరీ ,డిప్యూటీ తాహాసిల్దార్ అరుణ

కొత్తపల్లి – నంది పత్రిక : గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఓటు కీలకమని ప్రతి ఒక్కరు తప్పకుండ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపిడిఓ మేరీ ,డిప్యూటీ తాహాసిల్దార్ అరుణఅన్నారు గురువారం మండలంలోని ఎదురుపాడు , గ్రామంలో డిప్యూటీ తాసిల్దార్ అరుణ, దుద్యాల గ్రామంలో, ఎంపీడీవో మేరీ, నందికుంట గ్రామంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో కే.పీ శర్మ గ్రామ సభలను , ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణ సమావేశము నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి, దేశ భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు హక్కు అత్యంత కీలకం, గ్రామ అభివృద్ధి లో సరి అయిన నాయకుల ఎన్నుకోవడానికి ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని, సరైన మరియు సమర్థుడైన నాయకుడిని ఎన్నుకునే శక్తి పౌరులకు ఓటు ద్వారా లభిస్తుంది. సామాజిక, ఆర్థిక అభివృద్ధి లో మార్పులు రావాలన్నా, మెరుగైన పాలన అందాలన్నా ఒక్కో ఓటు కుడా లెక్కలోకి వస్తుంది. ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీల ఓటర్ల జాబితాలో తప్పులు (కులం, వయస్సు , చిరునామా) ఏమైనా వుంటే సరి చేసుకోవడానికి నేడే చివరి అవకాశము వున్నదని తెలిపారు. ఎదురుపాడు , జడ్డువారి పల్లె గ్రామ పంచాయతీ కి 1410 ఓటర్లు వుండగా అన్ని కుడా ఎటువంటి తప్పులు లేకుండా వున్నాయన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం...

కొత్తపేట మండలంలో రూ.4.44 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు భూమిపూజ...

కొత్తపేట బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 3 నంది పత్రిక రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల్లో అభివృద్ధి పనుల వేగవంతంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కొత్తపేట మండలంలో కొత్తపేట, పలివెల, బిల్లకుర్రు గ్రామాల్లో సాస్కీ నిధులు రూ.4.44 కోట్లతో తలపెట్టిన పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఆయన రాష్ట్ర బి సి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు, పాలూరి సత్యానందం తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయిన అనంతరం రైతులు, విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. కొత్తపేట తాళమ్మ రావి నుండి పనసలదొడ్డి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు. పలివెల పీపీ రోడ్డు నుండి పెదపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.16 కోట్లు.పలివెల ఆర్ అండ్ బీ రోడ్డు నుండి పలివెల మార్కెట్, పలివెల పంచాయతీ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.62 లక్షలు.బిళ్ళకుర్రు నక్కవారిపేట నుండి మసాయిపేట యెలిశెట్టివారిపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.40 కోట్లు.- బిళ్ళకుర్రు దేగలవారిపాలెం బ్రిడ్జి నుండి శ్రీరాం నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.76 లక్షలు.

మొత్తంగా మూడు గ్రామాల్లో రూ.4.44 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మండల అభివృద్ధికి మరిన్ని పనులు కూడా చేపడతామని పేర్కొన్నారు.ఈ భూమిపూజ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకం కింద హోంగార్డు ఉద్యోగం

హోంగార్డు ఉద్యోగ నియామక పత్రం అందజేసిన ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. కృష్ణమోహన్

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు కే. కృష్ణ ఏప్రిల్ 18 , 2026 లో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన భార్య కే. సునీత కి కారుణ్య నియామకం కింద హోంగార్డు ఉద్యోగం కల్పిస్తూ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ కే. సునీత కి హోంగార్డు నియామక ఉత్తర్వుల పత్రశీను అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఏ ఆర్ యస్ ఐ ఎస్.ఎల్. కాంతారెడ్డి , హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

100% ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలి

ఈ-ఆటోల డ్రైవర్లకు కమిషనర్ చల్లా ఓబులేసు సూచనలు

కర్నూల్ సిటీ నంది పత్రిక రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎలక్ట్రిక్ ఆటోలకు రథసారథులుగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు డ్రైవర్లకు సూచించారు. గురువారం విశాల్ మార్ట్ సమీపంలోని ఈ-ఆటోల ఛార్జింగ్ స్టేషన్ వద్ద ఈ-ఆటోల పార్కింగ్, గార్బేజ్ ట్రాన్స్ఫర్ పాయింట్, చార్జింగ్ పాయింట్లు పనితీరును పరిశీలించి, డ్రైవర్లతో మాట్లాడారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కొత్తగా విధుల్లో చేరిన డ్రైవర్లు కార్పొరేషన్ కుటుంబంలో సభ్యులని, విధుల్లో బాధ్యత, నిబద్ధత ఎంతో అవసరమని అన్నారు. విధుల్లో భాగంగా తమకు అప్పగించిన ప్రాంతాల్లో 100% ఇంటింటి చెత్త సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. చెత్త సేకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ఆటోల నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఏజెన్సీ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ-ఆటోలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, చెత్త సేకరణ ప్రక్రియకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ మునిస్వామి, వెహికల్ ఇన్‌చార్జి కురుబ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత జిల్లా లక్ష్యంగా అనకాపల్లి పోలీసులు పటిష్ట చర్యలు

సుమారు 3 కోట్ల విలువైన 600 కేజీల భారీ గంజాయి పట్టివేత ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్

సమర్థవంతంగా పనిచేసిన అధికారులకు, సిబ్బందికి రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 3: నంది పత్రిక అనకాపల్లి జిల్లాను సంపూర్ణ గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు, నిఘా చర్యలు చేపడుతున్నారని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారు తెలిపారు. ఒడిస్సా నుంచి అనకాపల్లి మీదుగా తుని వైపు తరలిస్తున్న 600 కేజీల భారీ గంజాయిని, రవాణాకు ఉపయోగించిన వాహనాలను అనకాపల్లి రూరల్ పోలీసులు సమయస్ఫూర్తితో పట్టుకున్నారని మీడియా సమావేశంలో వెల్లడించారు.కేసు పూర్వాపరాలు & నేర విధానం: జైలు పరిచయం భారీ నెట్‌వర్క్: పశ్చిమ గోదావరి జిల్లా ధర్మాజీగూడెంకు చెందిన ూ-1 షేక్ మస్తాన్ వలి గతంలో జి.మాడుగుల పిఎస్ (జతీ.చీశీ.7/2023) పరిధిలో గంజాయి కేసులో విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఉండగా, అదే జైలులో ఉన్న నర్సీపట్నానికి చెందిన ూ-3తో పరిచయం ఏర్పడింది. కమీషన్ ఒప్పందం:లి ఒడిస్సా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ దగుడుపల్లికి చెందిన ూ-2 నుంచి 600 కేజీల గంజాయిని సమకూర్చి, తుని సమీపంలో తనకు అప్పగిస్తే సరుకు ఖరీదు కాకుండా అదనంగా రూ.3,00,000 కమీషన్ ఇస్తానని ూ-3 ఒప్పందం కుదుర్చుకున్నాడు. రవాణా పన్నాగం:లి ూ-2 వద్ద గంజాయి కొనుగోలు చేసి, ూ-5 మరియు ూ-6 (పాంగి రత్నాలు)ల సహాయంతో చెక్‌పోస్టులు తప్పించేందుకు ఒడిస్సా సరిహద్దుల నుండి నదక ద్వారా, మోటార్ సైకిళ్లపై దఫదఫాలుగా తరలించారు. అనంతరం ఆ సరుకును వ్యాన్ (ూ39 ూూ 6786)లోకి లోడ్ చేసి, దానికి పైలట్‌గా హోండా సివిక్ కారు (ూ16 దీజ 0018)ను ఏర్పాటు చేసుకుని తుని వైపు తరలించేందుకు పన్నాగం పన్నారు.

పోలీసుల మెరుపు దాడి: పక్కా ముందస్తు సమాచారంతో అనకాపల్లి రూరల్ ఎస్సై, సిబ్బంది రంగంలోకి దిగి అనకాపల్లి మండలం సంపతిపురం జంక్షన్ వద్ద మాటువేసి గంజాయి లోడుతో ఉన్న వ్యాన్‌తో పాటు పైలట్ కారును పట్టుకున్నారు.

అరెస్ట్ అయిన నిందితులు:

షేక్ మస్తాన్ వలి (ూ-1)లి ధర్మాజీగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా

షేక్ మదీనా (ూ-4)

పాంగి రత్నాలు (ూ-6) అల్లూరి సీతారామరాజు జిల్లా

పరారీలో ఉన్న నిందితులు:లి

ూ-2 (ఒడిస్సా మూలం), ూ-3 (నర్సీపట్నం), ూ-5 (అల్లూరి జిల్లా). వీరిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. స్వాధీనం చేసుకున్న సొత్తు:లి 600 కేజీల గంజాయి రవాణాకు ఉపయోగించిన వ్యాన్ (ూ39 ూూ 6786)

పైలట్ వెహికిల్ హోండా సివిక్ కారు (ూ16 దీజ 0018)

నిందితుల నేర చరిత్ర & పీడీ యాక్ట్ ప్రతిపాదన:

ూ-1 (షేక్ మస్తాన్ వలి): గతంలో జి.మాడుగుల (అల్లూరి జిల్లా), కిర్లంపూడి (కాకినాడ జిల్లా)లలో 2 కేసులు నమోదయ్యాయి.

-3 (నర్సీపట్నం): గొలుగొండ (అనకాపల్లి), మార్టూరు (పశ్చిమ గోదావరి), కిర్లంపూడి, జగ్గంపేట (కాకినాడ), టంగుటూరు (ప్రకాశం) పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 5 గంజాయి కేసులు ఉన్నాయి. ఇతనిపై పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం కింద పీడీ యాక్ట్ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది.

-6 (పాంగి రత్నాలు): జి.మాడుగుల పిఎస్ పరిధిలో ఒక కేసు నమోదై ఉంది.

పోలీస్ సిబ్బందికి అభినందనలు – రివార్డుల ప్రదానం:లి ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి భారీ గంజాయి ముఠాను పట్టుకున్న ఎస్.బి సీఐ ఎస్.బాల సూర్యారావు, అనకాపల్లి టౌన్ సీఐ జి.ప్రేమ కుమార్, రూరల్ సీఐ జి.అశోక్ కుమార్, రూరల్ ఎస్సై జి.రవికుమార్, టౌన్ ఎస్సై షేక్ జిలాని, ఈగల్ టీం సీఐలు టీ.ధనుంజయ నాయుడు, వి.నాగరాజు మరియు వారి సిబ్బందిని ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

జిల్లాలో మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు,

మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







రేమాట గ్రామంలో ఘనంగా బీజేపీ పార్టీ సంస్థాగత సమావేశం

బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ



కర్నూల్ సిటీ నంది పత్రిక భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, బీజేపీ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ఆదేశాల మేరకు గురువారం కోడుమూరు నియోజకవర్గం కర్నూలు రూరల్ మండలం పరిధిలోని రేమాట గ్రామంలో బీజేపీ పార్టీ సంస్థాగత సమావేశం ఘనంగా నిర్వహించారు. రేమాట గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద కోడుమూరు అసెంబ్లీ సుంకేసుల మండల సంస్థాగత సమావేశాన్ని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పార్టీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ సందిరెడ్డి శ్రీనివాసులు , బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.రాబోయే రోజుల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసి, ప్రతి బూత్‌లో బీజేపీ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు ,బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు ,పార్టీ నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారవాణా సేవలను మరింత సమర్థవంతంగా అందించాలి:

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 3 నంది పత్రిక పశ్చిమ గోదావరి జిల్లా నూతన ప్రజారవాణా అధికారి అడ్డాల సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజారవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని నూతన జిల్లా ప్రజారవాణా అధికారికి సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రజారవాణా శాఖకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, శాఖ పనితీరును మరింత మెరుగుపరిచేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన ప్రజారవాణా అధికారి అడ్డాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, జిల్లా ప్రజారవాణా శాఖ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని ఆయన జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఇప్పటివరకు పదవిలో కొనసాగిన ఎస్. గిరిధర కుమార్ ఆగస్టు 31న పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో అడ్డాల సుబ్రహ్మణ్యం నియమితులయ్యారని. ఇంతకుముందు తిరువూరు డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించి, పదోన్నతిపై పశ్చిమ గోదావరి జిల్లా ప్రజారవాణా అధికారిగా బాధ్యతలు చేపట్టారని జిల్లా కలెక్టర్ కు వివరించారు.



నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేశారు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా పక్కనపెట్టి కేవలం ప్రచార ఆర్భాటాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తోనే ముఖ్యమంత్రి కాలం వెళ్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇంకా ఏమాత్రం పూర్తి కాకపోయినా, అన్నీ పూర్తయినట్లు చిత్రీకరిస్తూ ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడానికి కూటమి ప్రభుత్వం అంగీకరించడం ద్వారా రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులను దారుణంగా వంచించిందని విమర్శించారు. సహజసిద్ధంగా గ్రావిటీ ద్వారా రావలసిన నీటిని పంపింగ్ సిస్టమ్ ద్వారా తెచ్చి, ఏదో గొప్ప ఘనత సాధించినట్లు ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వ డ్రామాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. పోలవరం కాలువల నిర్మాణంలో చంద్రబాబు నాయుడి పాత్ర ఏమీ లేదని... దివంగత వైఎస్సార్, వైసీపీ అధినేత జగన్ హయాంలోనే మెజారిటీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించినట్లే... చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును తన స్వార్థ రాజకీయాలు, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం ఒక 'ఏటీఎం'లా వాడుకుంటున్నారని అమర్నాథ్ తీవ్ర ఆరోపణలు

రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న మోత్కపల్లి మాజీ సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి, తెలుగు యువత నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్.

సిరివెళ్ల (నంది పత్రిక)రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిదిలో సిరివెళ్ల మండల పరిధిలోని మోత్కపల్లి గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భూమావేణుగోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. మెట్ల భాస్కర్ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు మన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృషి చేస్తుందనిస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శివరాం రెడ్డి టీడీపీ నాయకులు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు వేల్పుల గోపాల్

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు రూరల్ మండల కార్యవర్గ సమావేశం ముసగాల గ్రామంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంనకు ముఖ్యులు మండల ఇంచార్జి జి ఎస్ నాగరాజు నంద్యాల జిల్లా యస్సి మోర్చా ఇన్చార్జి వేల్పుల గోపాల్ పాల్గొని మాట్లాడుతూ నూతన గూడూరు రూరల్ మండల అధ్యక్షులు గా బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు మీనాక్షినాయుడు కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఉరుకుందు నియమించారు అనంతరం మండలంలో వున్న ముఖ్య బిజెపి నాయకులు రాబోవు జడ్పీటీసీ ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అందరు సంసిద్ధం కావాలన్నారు ఈ సమావేశంలో జి ఎస్ నాగరాజు వేల్పుల గోపాల్ ఇద్దరిని సన్మానించిన కార్యక్రమంలో అల్లిసా, భాస్కర్ రెడ్డి, నిలప్ప, ఉసేన్, రమేష్, అశోక్, రాకేష్, హనుమంతు, రాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా 'పవన్ సీడ్స్' నూతన దుకాణ ప్రారంభోత్సవం!

రైతన్నలకు నాణ్యమైన విత్తనాలందిస్తూ మరింత పురోగమించాలి:

ఆంధ్రప్రదేశ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జుల గౌరీశ్వర నాయుడు

నందికొట్కూరు సెప్టెంబర్ 3(నంది పత్రిక) పట్టణంలోని ప్రముఖ విత్తన వ్యాపార సంస్థ 'పవన్ సీడ్స్' నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం గురువారం అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగినది. సంస్థ యజమాని సగినెల అచ్చన్న నూతన దుకాణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఆంధ్రప్రదేశ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (నంద్యాల జిల్లా) గుజ్జుల గౌరీశ్వర నాయుడు హాజరై, యజమాని సగినెల అచ్చన్నకు పూలబోకే, శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ "రైతులకు నమ్మకమైన, నాణ్యమైన విత్తనాలను అందించడమే వ్యాపార సంస్థల ముఖ్య ధ్యేయం కావాలన్నారు.పవన్ సీడ్స్ యజమాని అచ్చన్న గత కొంతకాలంగా రైతులకు ఎంతో నమ్మకమైన సేవలు అందిస్తున్నారని,నూతన ప్రాంగణంలోకి మారిన ఈ సందర్భంగా పవన్ సీడ్స్ మరింత అభివృద్ధి చెంది, రైతన్నల ఆదరాభిమానాలు పొందుతూ వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చింతలపల్లి పురుగు మందుల వ్యాపారి మూల రాజశేఖర రెడ్డి, నందికొట్కూరు టౌన్ డీలర్ ఉమ్మ్యామన్య మోహన్ బాబుతో పాటు పలువురు స్థానిక డీలర్లు, వ్యాపార ప్రముఖులు, నాయకులు మరియు మిత్రులు పాల్గొని సగినెల అచ్చన్నకు ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈడీ చేతికి వివేకా హత్య కేసు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీవ్రతరం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మధ్య జరిగిన భారీ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని విచారిస్తున్నారు. వివేకా హత్య వెనుక ఆర్థిక మూలాలను, మనీ లాండరింగ్ కోణాన్ని వెలికితీసేందుకు ఈడీ ఈ దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య వెనుక ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలతో పాటు మరికొందరి మధ్య రూ. 40 కోట్ల డీల్ జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఈడీ అధికారులు దస్తగిరిని ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత అనుమానాస్పదంగా జరిగిన బ్యాంకు లావాదేవీల చిట్టాను బయటకు తీస్తున్నారు.

మున్సిపాలిటీ ఓటర్ల జాబితా ప్రచురణ : కమిషనర్ వెంకట్ రామిరెడ్డి.

నందికొట్కూరు సెప్టెంబర్3(నంది పత్రిక) ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ ఎన్నికల ఓటర్ల జాబితా ను గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 32 వార్డ్ ల ఓటర్ల డ్రాప్ ప్రచురణ జాబితాను పట్టణంలోని మున్సిపల్, సబ్ రిజిస్టర్, ఎమ్మార్వో, పోస్ట్ ఆఫీస్ కార్యాలయం నందు ప్రచురించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ 32 వార్డుల నందు మొత్తం ఓటర్ల సంఖ్య 37332 కాగా మహిళలు 18717, పురుషులు 17065 కలరని ఆయన పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనార్థం ఆయా ఆఫీసులో నోటీస్ బోర్డులో జాబితాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రంగస్వామి మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు తరలిరండి.

సుందరంగా ముస్తాబైన ఇస్కాన్ టెంపుల్

రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 3 (నంది పత్రిక): మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో వెలసిన అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో ఈ నెల 4వ తేదీన నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు భక్తాదులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్ట్ ఇంచార్జ్ చంద్ర కేశవ దాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవ సోపేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ హాజరై శ్రీకృష్ణ గీతోపదేశాన్ని భక్తులకు ఉపదేశిస్తారన్నారు. అలాగే 4వ తేదీ శుక్రవారం ఉదయం మంగళహారతి, తొలి దర్శనం మరియు ప్రత్యేక భజనలు, ఉట్ల ఉత్సవం, అన్న ప్రసాద వితరణ, దప్పుల భజన, శ్రీ రాధా గోవిందులకు మహా శంఖాభిషేకం మహా హారతి 108 రకాల మహా నివేదన జన్మాష్టమి మహా ప్రసాద వితరణ, అనేక భక్తి సంకీర్తనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5వ తేదీ శనివారము వైష్ణవ భజన కీర్తనలు, శ్రీ ప్రభుపాద అభిషేకము, వ్యాస పూజ, ప్రవచనము, మధ్యాహ్నం హారతి, 56 రకాల వంటకాల నివేదన, నందనోత్సవ విందు భోజనములు కలవు కావున పలు జిల్లాల నుంచి మరియు నంద్యాల జిల్లా నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీకృష్ణుని సేవకు పాత్రులవధురని కోరుచున్నాము. ముఖ్య గమనిక ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిచే బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. శ్రీకృష్ణుని సేవకై ఎవరైనా ఆసక్తి కలిగి విరాళం అందజేయువారు ఇస్కాన్ టెంపుల్ లో మా సిబ్బందిని సంప్రదించవచ్చునని ఆయన కోరారు.

వెలుగోడు కొత్త తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన బి. మంజుల రెడ్డి

వెలుగోడు సెప్టెంబర్ 03 (నంది పత్రిక):వెలుగోడు మండల నూతన తహశీల్దార్ గా బి. మంజుల రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఆమె నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల సర్వేయర్ ఉపేంద్ర, కార్యాలయ సిబ్బంది నూతన తహశీల్దార్ మంజుల రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె కార్యాలయ అధికారులతో, సిబ్బందితో మాట్లాడారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా అందిస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ఇండియన్ ఎంబసీ ద్వారా అందిన చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 3, నంది పత్రిక ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి మృతి చెందిన కార్మికు ని కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం, ఆలమూరు గ్రామానికి చెందిన పెన్నాడ రాజు ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాలోని రియాద్ కు వెళ్లి. 2025 నవంబర్ 7వ తేదీన సహజ మరణం పొందారు. ఆయన కుటుంబానికి ఇండియన్ ఎంబసీ ద్వారా అందిన రూ.1,79,104/- విలువైన చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తన చాంబర్లో లో బాధిత కుటుంబానికి చెందిన పెన్నాడ కళ్యాణి కి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చనిపోయిన పెన్నాడ రాజు, భార్య అతనికంటే ముందే స్వగ్రామంలో 2011 వ సంవత్సరంలో చనిపోగా వారి కుమారుడు పెన్నాడ జార్జ్ ముల్లర్, ఉపాధి నిమిత్తం ఫారెన్ లో ఉండడంతో అందుబాటులో లేకపోవడం వల్ల ప్రస్తుతం అందుబాటులో ఉన్న వారి కుమార్తె పెన్నాడ కళ్యాణి కి ఆర్థిక సహాయాన్ని అంద జేశామని ఆమె అన్నారు.విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లి వివిధ కారణాలతో ఇబ్బందులకు గురయ్యే భారతీయ కార్మికులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు భారత ప్రభుత్వం, ఇండియన్ ఎంబసీ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని అన్నారు. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లే వారు సంబంధిత ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, అవసరమైన పత్రాలు, బీమా తదితర అంశాలపై ముందస్తు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెం కె.రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

సర్ ప్రక్రియ నిర్వహణ సమర్థవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ అనిల్ చంద్రపునీత

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 3 నంది పత్రిక, అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా కలెక్టర్లతో సర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లా డుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వివరించారు. జిల్లాలో 9వేల535 ఓటర్లు విచారణలో పెండింగ్ లో ఉన్నా యని వీటిని త్వరిత గతిన పూర్తి చేస్తామ న్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన ఫామ్ 6,7,8 లను అన్ని సకాలంలో పరిష్కరిస్తామన్నారు. వీటితోపాటు బుక్ ఏ కాల్స్ 13 ఉన్నాయని వీటిని కూడా పరిష్క రిస్తామని అన్నారు. నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టర్ లో ఉన్న అభ్యర్థనలు పూర్తిగా పరిష్క రిస్తామని అన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపకల్పన చేస్తామని పేర్కొన్నారు.

రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి

సిరివెళ్ల(నంది పత్రిక) తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ భూమా అఖిల ప్రియా రెడ్డి గారి ఆదేశాలతో సిరివెళ్ల మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామ టిడిపి కార్యకర్తలు శ్రీ సర్వ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ నాగేంద్ర అదేవిధంగా నంద్యాల జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్ మరియు, టిడిపి యువ నాయకులు డి.చిన్న, రమణ, బాలాజీ, వెంకటేశ్వర్లు, సురేష్,గారి ఆధ్వర్యంలో మహాదేవపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు చేపట్టిన మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ రెండేళ్ల నమ్మకం సంక్షేమ అభివృద్ధి సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికి పంపిణీ చేశారు. టిడిపి యువ నాయకులుచిన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించినందుకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ గారికి సిరివెళ్ల మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

చంద్రబాబు అపర భగీరథుడు:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ అపర భగీరథుడిగా అభివర్ణించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం జలాలను మళ్లించి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ప్రశంసించారు. కాకినాడ జిల్లా కత్తిపూడి సమీపంలో పోలవరం ఎడమ కాలువ జలాలకు ఈరోజు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

కేసీ కెనాల్ గేట్లు ఎత్తి పలు గ్రామాల తాగునీటి దాహార్తిని తీర్చిన ఎన్ఎండి ఫిరోజ్

మిట్నాల, పాండురంగాపురం, ఏ.శివరాంపురం, బి.శివరాంపురం గ్రామాలకు తాగునీటి విడుదల ప్రజల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా చర్యలు: టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 03: (నంది పత్రిక) మిట్నాల, పాండురంగాపురం, ఏ.శివరాంపురం మరియు బి.శివరాంపురం గ్రామాల ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా కేసీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి దాహార్తిని తీర్చినట్లు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి ఆయన పొన్నాపురం కేసీ కెనాల్ గేట్లను ఎత్తి సంబంధిత గ్రామాలకు తాగునీటిని విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మిట్నాల, పాండురంగాపురం, ఏ.శివరాంపురం మరియు బి.శివరాంపురం మరియు ఇతర గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న విషయాన్ని గుర్తించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించి కేసీ కెనాల్ ద్వారా తాగునీటిని విడుదల చేయించడం జరిగిందని తెలిపారు . గ్రామీణ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చి, ప్రతి ఇంటికీ మంచినీరు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు . ఈ నీటి విడుదల పట్ల మిట్నాల, పాండురంగాపురం, శివరాంపురం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్ఎండి ఫిరోజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం నాగ రాజేశ్వర్ రెడ్డి, శీలం నాగ ప్రదీప్ కుమార్ రెడ్డి ,శీలం నాగమహేశ్వర్ రెడ్డి, శీలం నాగ సుబ్బారెడ్డి, శీలం నాగ శేఖర్ రెడ్డి , శివరాం రెడ్డి, వలి, రఫీ, దూదేకుల నాగరాజు, శివ, జాన్, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బోధన మెలకువలు మెరుగుపరచుకుంటేనే గుర్తింపు

కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

కర్నూల్ సిటీ నందిపత్రిక "బోధనా మెలుకువలు మెరుగు పరుచుకుంటెనే గుర్తింపు" అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & ప్రిన్సిపల్ డాక్టర్ కె . చిట్టి నరసమ్మ అన్నారు. గురువారం కర్నూలు మెడికల్ కాలేజీలోని మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ లో యన్.యం.సి గైడ్ లైన్స్ మేరకు యం.ఈ.యు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ సింధియా శుభప్రద ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ బోధకులు తన స్కిల్స్ మరింత మెరుగు పరుచుకుంటే ఉత్తమ వైద్య ఉపాధ్యాయులుగా గుర్తించ బడతారని అందుకే బోధకులు నిరంతరం తన స్కిల్స్ ను మెరుగుపరుచుకుంటూ వుండాలని ఆమె కోరారు .ఈ శిక్షణ కార్యక్రమానికి నోడల్ సెంటర్ అయిన భాస్కర మెడికల్ కాలేజ్ యొక్క ఎక్చర్నల్ రిసోర్స్ ఫ్యాకల్టీ & అబ్జర్వర్ శాంతిరామ్ మెడికల్ కాలేజ్ అర్థో పెడిక్ ప్రొఫెసర్ & విభాగాధిపతి డా.పశుమర్థి సుజిత్ దేవప్రసాద్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి , మరియు యం.ఈ.యు , డా.విశాల, డా. లక్ష్మి బాయి, డా.అరుణ, డా.కుముద, డా.గాయత్రి ,డా.భాను ప్రకాష్,డా. వెంకటేశ్వర్లు ,డా సురేంద్ర,డా. జియాహుల్హాక్ మరియు 30 మంది వైద్యులు శిక్షణ కొరకు హాజరు కావడం జరిగింది.

బేతంచెర్ల నగర పంచాయితీ ఓటర్ల జాబితా సిద్ధం.

జాబితాను విడుదల చేసిన కమీషనర్ హరిప్రసాద్.

బేతంచెర్ల సెప్టెంబర్ 3(నందిపత్రిక). బేతంచెర్ల నగర పంచాయితీ పరిధిలో 31 వేల 2 వందల 85 మంది ఓటర్ల పేర్లు నమోదు అయ్యాయని బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ అసిస్టెంట్ ఎన్నికల అధికారి డి. హరిప్రసాద్ గురువారం తెలిపారు. సాదారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా, గతంలో ఉన్న 20 కౌన్సిలర్ వార్డులనకు గాను,ప్రస్తుతం 28 వార్డులుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 28 వార్డులకు 56 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రజల పరిశీలనకు కార్యాలయంలో అందు బాటులో ఉంచడ మైందని కమీ షనర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో నోడల్ ఆఫీసర్ శబరిష్, నగర పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాల జిల్లాకు తాగు, సాగు నీటి సమస్య తీర్చేందుకు తక్షణ చర్యలు

సాగునీటి విడుదలపై నీటిపారుదల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు సానుకూల హామీ

అమరావతి సెప్టెంబర్ 03 (నంది పత్రిక):రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా నంద్యాల జిల్లా ఎదుర్కొంటున్న తీవ్ర తాగు, సాగునీటి ఎద్దడికి పరిష్కారం చూపాలని ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు నంద్యాల జిల్లా ఇంచార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర మంత్రులు ఎన్.ఎమ్.డి. ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర రెడ్డి, కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, గౌరు చరిత రెడ్డి, గిత్త జయసూర్యలతో కూడిన బృందం అమరావతి సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడును కలిసి వినతిపత్రం సమర్పించారు.

అందుబాటులో ఉన్న నీటి వనరుల సమర్థ వినియోగం: ప్రస్తుతం సరిపడా వర్షాలు లేకపోవడంతో జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నాయకులు మంత్రికి వివరించారు. జిల్లాలోని ప్రధాన నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, పంట కాపాడుకునేందుకు తక్షణమే అవసరమైన సాగునీటిని విడుదల చేయాలని, అలాగే తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం మంత్రి నిమ్మల హామీ: ప్రజాప్రతినిధుల విజ్ఞప్తిపై మంత్రి డా. నిమ్మల రామానాయుడు తక్షణమే సానుకూలంగా స్పందించారు. నంద్యాల జిల్లా రైతులు, ప్రజల కష్టాలను గుర్తించి, ఈ సమస్య తీవ్రతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి స్వయంగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా సాగునీరు అందించడంతో పాటు, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం తరఫున అత్యవసర చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కొండా సురేఖ దారెటు?.. ఆసక్తి రేపుతున్న 'ప్లాన్ బీ'

కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం సంచలన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, ఇప్పుడు కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తు ఏంటనే దానిపై రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. వివాదం మొదలైనప్పటి నుంచి ఒకే వైఖరిపై నిలబడిన కొండా దంపతులు, తదుపరి కార్యాచరణ కోసం ఇప్పటికే 'ప్లాన్ బి' సిద్ధం చేసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. కొండా మురళి నర్మగర్భంగా చేసిన ఈ 'ప్లాన్ బి' వ్యాఖ్యలే ఇప్పుడు అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

ఈ నెల 5, 6 తేదీలో 'స్పెషల్ క్యాంపెయిన్ డే'

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువు ఈ నెల 10 వరకు కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూల్ సిటీ నంది పత్రిక సెప్టెంబర్ 5, 6వ తేదీల్లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో 'స్పెషల్ క్యాంపెయిన్ డే' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ ఓటరు నమోదు అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల్లో మార్పులు, సవరణలు, అనర్హుల పేర్ల తొలగింపు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6, ఓటరు జాబితాలో అనర్హుల పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం-7, ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, సవరణలు లేదా నివాస మార్పు కోసం ఫారం-8ను వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించే స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్ధారించుకునేలా ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని, అవసరమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఈఆర్వో చల్లా ఓబులేసు కోరారు. ఏఈఆర్వోలు అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

సీపీ బ్రౌన్ గ్రంథాలయానికి చరిత్ర పుస్తకం బహూకరణ



కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 03 ఖాజీపేట, కడపలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయానికి సత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన సామాజిక సేవకుడు, ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫరూక్ ఖాన్ రచించిన 'భారతీయ ముస్లిం లెజెండ్' చరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. భారతదేశ నిర్మాణంలో ముస్లిం దేశభక్తుల పాత్రను వివరించే ఈ పుస్తకాన్ని సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ సీపీ బ్రౌన్ గ్రంథాలయ పరిశోధకుడు, రచయిత డాక్టర్ చింతకుంట శివారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజేష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు.

ఎంబిబిఎస్ మొదటి సం. అడ్మిషన్ లు ప్రారంభం

కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు మెడికల్ కాలేజీ లయందు ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం స్టేట్ కోట కింద అడ్మిషన్లు నేటి నుంచి ప్రారంభమయ్యాయి అడిషనల్ డీఎంఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అడ్మిషన్లు ఈనెల 7వ తేదీ వరకు నిర్వహిస్తామని సెలవు రోజుల్లో కూడా అడ్మిషన్ ప్రక్రియ నిరంతరాయంగా ఉంటుందని తెలిపారు. నేషనల్ కోట అడ్మిషన్లు ఇప్పటికే పూర్తి చేయడం జరిగింది. మొదటిరోజు 34 మంది జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మి, ప్రొఫెసర్ ఎన్ హెచ్ ఓ డి ఫార్మసి డాక్టర్ రాజేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

మర్రిపాడు సెప్టెంబర్ 3నంది పత్రిక : మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో మెసెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న కన్నె మరకల.శ్రీనివాసులు జిల్లాస్థాయి లో స్వాతంత్ర్య దినోత్సవ విశిష్ట సేవా అవార్డు అందుకున్న సందర్భంగా మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించటం జరిగింది.మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి,ఇతర సిబ్బంది అవార్డు గ్రహీతను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల విద్యాశాఖ కార్యాలయ మెసెంజర్‌గా శ్రీనివాసులు ఎంతో నిబద్ధత,అంకితభావం,క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ అధికారులు, ఉపాధ్యాయులు,సిబ్బంది అందరి మన్ననలు పొందారని కొనియాడారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఉద్యోగి తన విధులను బాధ్యతగా నిర్వహిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని,శ్రీనివాసులు అందుకు మంచి నిదర్శనమని వారు పేర్కొన్నారు.ఆయనకు లభించిన ఈ గౌరవం ఇతర ఉద్యోగులకు కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఎం.టి లు పి. శ్రీనివాసులు,ఎం. శ్రీనివాసులు, నాగేశ్వరరావు, తిరుపతయ్య,పట్టాభి,శ్రీనివాసులు,భాగ్యమ్మ,కస్తూరయ్య,ఐ.ఈ.ఆర్.టీ విజయలక్ష్మి,కంప్యూటర్ ఆపరేటర్ జి. శ్రీనివాసులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతకు అభినందనలు తెలియజేశారు.

భీమ్‌రెడ్డిపై ఈడీ మనీలాండరింగ్ కేసు

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌కు గురైన డీఎస్పీ భీమ్‌రెడ్డిపై, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. అక్రమ ఆస్తులను కూడబెట్టిన కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెల 6న డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్ట్ అనంతరం ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో కీలకమైన ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భీమ్‌రెడ్డి విధి నిర్వహణలో ఉండగా అక్రమ మార్గాల్లో దాదాపు రూ.150 కోట్ల విలువైన ఆస్తులను సంపాదించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బీనామీల పేర్లుతో 20కి పైగా చర, స్థిరాస్తులు కల్గి ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ఒకరిపై ఒకరు.. బాధ్యత ఎవరిది?

విరిగిన కొమ్మతో పొంచి ఉన్న ప్రమాదం!

అంజుమన్ వీధిలో వారం రోజులుగా ఇదే తంతు

వారం రోజులుగా ఇదే తంతు.. ప్రమాదకరంగా వేలాడుతున్న చెట్టు కొమ్మ

మెయిన్ సర్వీస్ వైర్లపై పడితే బాధ్యత ఎవరిది?

ప్రజల ప్రాణాలకు భద్రత ఏది?

నంద్యాల వ్యవసాయ విలేఖరి సెప్టెంబర్ 3:–: నంద్యాల పట్టణంలోని అంజుమన్ వీధిలో విద్యుత్ మెయిన్ సర్వీస్ వైర్లకు సమీపంలో చెట్టు కొమ్మ విరిగి వేలాడుతూ ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం ఈదురుగాలులకు పెద్దకొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడింది. ఈ సంఘటనతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఎప్పుడు ప్రమాదం ముంచుకు వస్తుందోనని ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికే కొమ్మ విరిగి ప్రమాదకర పరిస్థితిలో ఉన్నప్పటికీ, వారం రోజులుగా సంబంధిత సచివాలయ అధికారులు రోజు మార్చి రోజు అక్కడికి వచ్చి పరిశీలించి వెళ్తున్నారే తప్ప, కొమ్మను పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కొమ్మను తొలగించేందుకు అధికారులు వస్తున్న సమయంలో కొంత భాగాన్ని కొడుతూ, పరిశీలిస్తూ తిరిగి వెళ్లిపోతున్నారని, కానీ ప్రమాదకరంగా వేలాడుతున్న కొమ్మను పూర్తిగా తొలగించడంలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. విద్యుత్ తీగలపై పడిన కొమ్మను అధికారులు పూర్తిగా తొలగించాలని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, చెట్టు ఉన్న ఇంటి యజమాని తెగిన కొమ్మను కొట్టకూడదని అధికారులకు చెబుతున్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో అధికారులు కూడా కొమ్మను పూర్తిగా తొలగించకుండా వెనుదిరుగుతున్నారని వారు అంటున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మెయిన్ సర్వీస్ విద్యుత్ వైర్లు ఉండటంతో పాటు గాలులు బలంగా వీస్తే చెట్టు కొమ్మ పూర్తిగా విరిగి విద్యుత్ తీగలపై పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ విద్యుత్ వైర్లు తెగిపడినా, లేదా చెట్టు కొమ్మ రహదారిపై వెళ్తున్న ప్రజలపై పడినా ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరిగితే బాధ్యత ఎవరిది? నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారు? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రమాదం జరిగే వరకు అధికారులు ఉత్తుత్తి తనిఖీలు చేయడం కంటే, ప్రమాదకరంగా ఉన్న కొమ్మను తొలగించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్ పరిపాలనలో చెట్ల ట్రిమ్మింగ్, విద్యుత్ ప్రమాదాల వంటి సమస్యలకు ఫిర్యాదు చేసే అధికారిక వ్యవస్థ కూడా ఉంది. “ప్రమాదం జరిగిన తర్వాత బాధ్యత ఎవరిది?” అనే పరిస్థితి రాకముందే అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అంజుమన్ వీధి ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్నా, మునిసిపల్ విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ ప్రాంత వాసులు హెచ్చరిస్తున్నారు.

గ్రామల అభివృద్ధిలో ప్రతి ఓటు కీలకం - ఎంపిడిఓ శివ మల్లేశ్వరప్ప

సిరివెళ్ల– (నంది పత్రిక): గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఓటు కీలకమని ప్రతి ఒక్కరు తప్పకుండ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపిడిఓ శివమల్లేశ్వరప్ప అన్నారు గురువారం సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో, కామినేని పల్లె గ్రామాలలో ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప గ్రామ సభలను , ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణ సమావేశము నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి, దేశ భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు హక్కు అత్యంత కీలకం, గ్రామ అభివృద్ధి లో సరి అయిన నాయకుల ఎన్నుకోవడానికి ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని, సరైన మరియు సమర్థుడైన నాయకుడిని ఎన్నుకునే శక్తి పౌరులకు ఓటు ద్వారా లభిస్తుంది. సామాజిక, ఆర్థిక అభివృద్ధి లో మార్పులు రావాలన్నా, మెరుగైన పాలన అందాలన్నా ఒక్కో ఓటు కుడా లెక్కలోకి వస్తుంది. ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీల ఓటర్ల జాబితాలో తప్పులు (కులం, వయస్సు , చిరునామా) ఏమైనా వుంటే సరి చేసుకోవడానికి నేడే చివరి అవకాశము వున్నదని తెలిపారు. కోటపాడు గ్రామ పంచాయతీ కి2263 ఓటర్లు వుండగా అన్ని కుడా ఎటువంటి తప్పులు లేకుండా వున్నాయన్నారు. కామినేని పల్లె గ్రామంలో 1175 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

ఉండి, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 3, నంది పత్రిక ఉండి బాలాజీ రావు పేట లో రేషన్ షాప్ నెంబర్ 3 గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో ప్రజలకు అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ తీరును, స్టాక్ వివరాలను, సంబంధిత రికార్డులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.షాపులో అందుబాటులో ఉన్న సరుకుల నిల్వలు, ఇప్పటివరకు లబ్ధిదారులకు పంపిణీ చేసిన సరుకుల వివరాలను రికార్డులతో సరిపోల్చి చూశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు లబ్ధిదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు సకాలంలో, పారదర్శకంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎఫ్‌సీ షాపుల నిర్వహణ ఉండాలని సూచించారు.షాపులో స్టాక్ వివరాలు, సరుకుల ధరలు, పంపిణీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, స్టాక్‌లో తేడాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజా పంపిణీ వ్యవస్థపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తిస్తే బాధ్యులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంలో డి ఎస్ ఓ ఎన్. సరోజ,, తాహసిల్దార్ ప్రసాద్ రాజు, సి ఎస్ డి టి సూర్యనారాయణ రాజు,తదితరులు ఉన్నారు. .

నంద్యాల జిల్లా ఉత్తమ ఐఈఆర్టీగా శంషుద్దీన్ ఎంపిక

వెలుగోడు సెప్టెంబర్ 03 (నంది పత్రిక):నంద్యాల జిల్లా ఉత్తమ ఐఈఆర్టీ (ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్)గా వెలుగోడు పట్టణానికి చెందిన శంషుద్దీన్ ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన పాములపాడు మండలంలో ఐఈఆర్టీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.విధుల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను, ప్రతిభను గుర్తించిన జిల్లా విద్యాశాఖాధికారులు ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల (దివ్యాంగ విద్యార్థుల) విద్యాభివృద్ధికి ఆయన చూపిస్తున్న ప్రత్యేక చొరవ, అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని విద్యాశాఖ అధికారులు కొనియాడారు. శంషుద్దీన్ జిల్లా ఉత్తమ ఐఈఆర్టీగా ఎంపిక కావడం పట్ల వెలుగోడు, పాములపాడు మండలాల ఉపాధ్యాయులు, అధికారులు, బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఉద్యోగుల హక్కుల సాధనే ప్రధాన అజెండా తాలూకా జేఏసీ అధ్యక్షులు ఐ నాగార్జున రెడ్డి

ఆళ్లగడ్డ, ప్రతినిధి సెప్టెంబర్ 3, నంది పత్రిక ఎపిజెఎసి ఉద్యోగుల హక్కులు, న్యాయమైన డిమాండ్లు, అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలయినపిఆర్సి, పెండింగ్ డిఎ లు, ఐఆర్, సరెండర్ లీవులు తదితర సమస్యల పరిష్కారమే జెఎసి అజెండా అని జేఏసీ ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు నాగార్జున రెడ్డి తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ తాలూకా యూనిట్ తరఫున సంపూర్ణ మద్దతు, సంఘీభావాన్ని తెలియజేస్తూ ఆళ్లగడ్డ పురపాలక సంఘము నందు ఆళ్లగడ్డ తాలూకా జేఏసీ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 5వ తేదీన న ఏపీజేఏసీ తీసుకొనబోయే కార్యాచరణకు అనుగుణంగా పనిచేయుటకు ఒక సన్నాహక సమావేశం గా నిర్వహించడం జరిగింది. ఆళ్లగడ్డ తాలూకా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి, మన న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న రాష్ట్ర జేఏసీ తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో తాలూకా జె ఎ సి వైస్ ప్రెసిడెంట్ శివ శంకర్, సెక్రటరీ బాలస్వామి, పి ఆర్ టి యు నాయకులు భార్గవ్, ఎస్ టి యు నాయకులు లక్ష్మీ నరసయ్య, ట్రెజరర్ శివచంద్రారెడ్డి, జాయింట్ సెక్రటరీ చెన్నకేశవరెడ్డి, మహిళా సభ్యులు రమాదేవి, ఈసీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

సిమెంటు రోడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

చాగలమర్రి సెప్టెంబర్ 3 నంది పత్రిక అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం మండలంలోని నేలంపాడు గ్రామంలో సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు దేశ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక భద్రత పెన్షన్లు, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో చిరస్మనీయుడుగా నిలిచాడని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా అత్యధిక మెజారిటీ కోసం కార్యకర్తలు నాయకులు కృషి చేస్తారన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, సంబంధిత రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.

నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరట

న్యాయ విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే చట్టపరమైన అధికారం భారత బార్ కౌన్సిల్ (బీసీఐ)కు లేదని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఈ మేరకు నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరటనిస్తూ కీలక తీర్పు వెలువరించింది. బీసీఐ అధికార పరిధి కేవలం న్యాయవాదులుగా నమోదైన వారికి మాత్రమే పరిమితమని, విద్యార్థి దశలో ఉన్నవారికి ఇది వర్తించదని ధర్మాసనం తేల్చి చెప్పింది. నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు లేఖ రాశారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన బీసీఐ ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నల్సార్ వైస్-ఛాన్సలర్‌ను ఆదేశించారు. అంతటితో ఆగకుండా, నల్సార్ 2026 బ్యాచ్‌కు చెందిన ఏ విద్యార్థినీ న్యాయవాదిగా నమోదు చేసుకోవద్దని దేశంలోని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు రావడంతో మనన్ కుమార్ మిశ్రా ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ, ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది.

గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు ఎంపీడీవో నూర్జహాన్ బేగం

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్3, నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల లో ఓటర్ జాబితా యందు ఎస్సి,ఎస్టీ, బిసి ఓటర్ ల గుర్తింపు పూర్తి అయినందువలన గురువారం నుండి గ్రామపంచాయతీల యందు గ్రామ సభలు నిర్వహించామని ఎంపిడిఓ నూర్జహాన్ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ మండలంలోని 9 గ్రామ పంచాయతీల యందు గ్రామసభలు నిర్వహించారు. ఎంపిడిఓ అధ్యక్షతన చింత కొమ్మ దిన్నే, పాత కందుకూరు అలాగే మండల తాసిల్దారు అధ్యక్షతన కోట కందుకూరు, ఆర్. కృష్ణా పురం, డిప్యూటీ ఎంపీడీవో అధ్యక్షతన గోపాలపురం, గుబగుండం, నల్లగట్ల ఎమ్ఎస్ జీ ఒ అధ్యక్షతన అహోబిలం, బాచేపల్లి గ్రామ పంచాయతీలయందు గ్రామసభలు నిర్వహించి ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్లు గుర్తింపును గ్రామసభలలో చదివి వినిపించి గ్రామ సభ ఆమోదం పొందారు. ఈ గ్రామ సభలకు ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన రాజకీయ నాయకులు, కుల సంఘాలు, గ్రామ ప్రజలు హాజరయ్యారు

వరదల్లో 91 ఏళ్ల ఓ వృద్ధురాలి పోరాటం

నేపాల్‌ను అతలాకుతలం చేస్తున్న వరదల్లో 91 ఏళ్ల ఓ వృద్ధురాలి పోరాటం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. మెడ వరకు బురదలో కూరుకుపోయి, జేసీబీ స్కూప్‌లో కూర్చుని ఉన్న గుణ మాయ బోహరా చిత్రం, ఈ విపత్తులో ఆశకు, మొక్కవోని సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. నువాకోట్‌లోని దేవీఘాట్‌లో ఉన్న 'సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫౌండేషన్' వృద్ధాశ్రమంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఆశ్రమంలోని వారు అల్పాహారం తీసుకుంటున్న సమయంలో ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. చాలా మంది పై అంతస్తులకు పరుగులు తీసినప్పటికీ, కొందరు తప్పించుకోలేకపోయారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. కింది అంతస్తులోని గదిలో ఉన్న గుణ మాయ బోహరా, వరద నీరు వేగంగా గదిలోకి వస్తున్నా ధైర్యం కోల్పోలేదు. కాళ్లకు సంబంధించిన అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, కిటికీ తలుపులు తెరిచి, దాదాపు రెండు నుంచి మూడు గంటల పాటు బురద నీటిలో తన తలను పైకి ఉంచి ప్రాణాలతో నిలిచారు. స్థానిక వాలంటీర్లు ఆమెను గుర్తించి సురక్షితంగా వెలికితీశారు. అనంతరం ఆమెను, మిగిలిన వారిని ఖాట్మండులోని ఒక తాత్కాలిక శిబిరానికి తరలించారు.

మీసాల మద్దిలేటిపై కేసు నమోదు

ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ఇతరుల పొలంలోకి అక్రమ ప్రవేశం

మంది మార్బలంతో వెళ్లి పంట ధ్వంసం

బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నాలుగు పట్టణ పోలీసులు

కర్నూలు, సెప్టెంబరు 03 (నంది పత్రిక) : కర్నూలు కలెక్టర్ లోని శ్రీశైలం ప్రాజెక్టు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మీసాల మద్దిలేటిపై నాలుగు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఇతరుల పంట పొలంలోకి అక్రమంగా ప్రవేశించి ఆస్తి నష్టం కలిగించిన ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.కల్లూరు మండల పరిధిలోని సర్వే నెంబర్ 70/ 2బీ లో ఉన్న తన ఎకరన్నర పొలంలో బోరెల్లి వెంకట్రాముడు అనే వ్యక్తి మామిడి, బత్తాయి, అల్లనేరేడు, జామ, సపోటా మొక్కలు నాటుకున్నాడు. అయితే రెవిన్యూ ఉద్యోగి అయినటువంటి మీసాల మద్దిలేటి తన మంది మార్బలంతో వెళ్లి పంటను ధ్వంసం చేయించాడు. ఇలా ఫలు దఫాలుగా పంట తొలగింపునకు పాల్పడ్డాడు. దీంతో బాధితులు వెంకట్ రాముడు నాలుగో పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. తన పంట పొలంలో మొక్కలను తొలగించి ఆస్తి నష్టం కలిగించాడని ఫిర్యాదు చేశాడు. తన తండ్రికి 1979లోనే డీ పట్టా ఇచ్చారని, ఆన్లైన్ కోసం తాను మీసాల మద్దిలేటిని సంప్రదించగా తన తల్లి పేరు పైన అక్రమంగా రికార్డులు పుట్టించుకొని ఆ భూమి తనదని దౌర్జన్యానికి దిగుతున్నాడని బాధితులు తెలిపారు. ఇప్పటికి నాలుగు సార్లు పంట ధ్వంసం చేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాను పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పదే పదే అతను తన పొలానికి అడ్డు తగులుతున్నడంతో తాను హైకోర్టులో కూడా కేసు వేసినట్టు వెల్లడించారు. ఇదొక్కటే కాదు ఇలా అతను చాలా మోసాలు పాల్పడుతున్నాడని తెలిపారు. అంతేకాకుండా తనకు రౌడీలు, గుండాలు తెలుసు అని కొంతమంది వ్యక్తులతో ఫోన్లు చేయించి బెదిరిస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. మద్దిలేటి అక్రమాలు, దౌర్జన్యాలపై తాను కలెక్టర్కు కూడా ఫిర్యాదు చేశానని, కలెక్టర్ స్పందించి అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సర్కారు కొలువులో ఉండి అన్ని అక్రమాలే.. సర్కారు కొలువులో ఉండి మద్దిలేటి చేస్తున్న అక్రమాలు అన్ని ఇన్ని కావు. నకిలీ పట్టాలు పుట్టించడం, దొంగ పాసుబుక్కులు పుట్టించడంలో ఆరితేరాడన్న ఫిర్యాదులు ఉన్నాయి. కల్లూరు తహసిల్దార్ కార్యాలయం నుంచి రికార్డులు బయటికి తెప్పించుకోవడం, వన్ బీ, మ్యాన్యువల్ అడంగల్ లో పేర్లు చేర్చడం వంటి చేతివాటం పనులు చేస్తున్నాడు అన్న విమర్శలు ఉన్నాయి. ఎంతో మందిని మోసం చేసి డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు కూడా ఉన్నాయి. నకిలీ పట్టాలు ఇచ్చి మోసం చేసిన కేసులో మద్దిలేటి పై తిరుపతయ్య అనే వ్యక్తి కోర్టుకెళ్లాడు. మద్దిలేటి చేసింది మోసం అని తేల్చిన కోర్టు అతని జీవితం నుంచి నెల నెలా రూ. 10 వేలు రికవరీ పెట్టించింది. ఇప్పటికి కూడా అతని జీవితం నుంచి నెల నెలా 10,000 బాధితునికి వెళ్తోంది. అలాగే పట్టాలు చేస్తానని చెప్పి కల్లూరుకు చెందిన నర్సయ్య అనే వ్యక్తి వద్ద రూ. 15 లక్షలు తీసుకున్నాడు. తీరా మద్దిలేటి ఇచ్చింది దొంగ పట్టాలని తేలడంతో బాధితులు షాక్ కు గురయ్యారు. ఈ ఘటనలో కూడా మద్దిలేటి పై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు సంబంధించిన

స్థలాలపై కూడా దొంగ పట్టాలు పుట్టించాడు. దీంతో ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులందరూ కలిసి అతనిపై కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఫిర్యాదులు మద్దిలేటి పై కొల్లలుగా ఉన్నాయనే చెప్పాలి. ఇతనిపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ఇతను మరింత పెట్రేగి పోయే అవకాశం ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఎంఎల్ఎస్ పాయింట్‌లో జేసీ ఆకస్మిక తనిఖీ

స్టాక్, రికార్డుల నిర్వహణపై జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదేశాలు

నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03(నంది పత్రిక):- ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన నిల్వల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎస్ పాయింట్‌లోని స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, రికార్డుల్లో నమోదైన నిల్వలను భౌతికంగా ఉన్న స్టాక్‌తో సరిచూశారు. స్టాక్ వివరాలు, రికార్డుల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, నిల్వల వివరాల్లో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. డీఎంసీఎస్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఈ తనిఖీలో జేసీ వెంట పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేస్తాం

పెండింగ్ దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03(నంది పత్రిక):- జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సార్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపరిమితిలో పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సార్ సవరించిన షెడ్యూల్, విచారణలు పూర్తయి తుది నిర్ణయం కోసం పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఫారం-6, 7, 8ల స్వీకరణ-పరిష్కారం, బి ఎల్ ఓ స్టేటస్‌కు సంబంధించిన కాల్‌బుక్, ఎన్ జి ఎస్ పి ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులపై సమీక్షించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సార్) సవరించిన షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇప్పటికే వివరించడంతో పాటు, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రెస్‌నోట్ ద్వారా విస్తృత ప్రచారం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సార్ ప్రక్రియలో భాగంగా

నోటీసుల జారీ కార్యక్రమం 85 శాతం పూర్తయిందని, మిగిలిన 15 శాతం ప్రక్రియను ఈ వారంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఫారం-6, 7, 8లకు సంబంధించి సుమారు 14,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫారం-6 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, ఎటువంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ సీఈఓ కు వివరించారు.

అదేవిధంగా బి ఎల్ ఓ స్టేటస్‌కు సంబంధించిన కాల్‌బుక్‌లో 12 అంశాల ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

యువతలో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించాలి

ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసేలా ప్రజలను ప్రోత్సహించాలి- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03(నంది పత్రిక):- ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేసి, ప్రజలకు అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదాన కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకునేందుకు రెవెన్యూ శాఖ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తో పాటు వివిధ సెక్షన్లకు చెందిన రెవెన్యూ సిబ్బంది కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న మానవతా సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీలో లైఫ్‌టైమ్ మెంబర్‌షిప్ తీసుకుని సంస్థ సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని... యువత, మహిళల్లో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రక్త నిల్వలు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసే విధంగా ప్రజలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ శాఖ సిబ్బంది కూడా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాల్లో పాల్గొనడంతో పాటు, తమ పరిధిలో ప్రజలను రక్తదానానికి ప్రోత్సహించాలని సూచించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరాలను రెవెన్యూ శాఖ సిబ్బంది భాగస్వామ్యంతో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలను సమన్వయం చేసుకుని రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా అత్యవసర సమయాల్లో రక్తం కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడవచ్చన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల్లో ఉద్యోగులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్

నిబంధనలు ఉల్లంఘించిన వీఆర్ఓ సస్పెన్షన్: జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 03(నంది పత్రిక):- ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, పోరంబోకు భూముల విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ హెచ్చరించారు. ప్యాపిలి మండలం మాధవరం గ్రామంలో గతంలో వీఆర్ఓగా పనిచేసిన మల్లారెడ్డి, సర్వే నంబర్ 507లోని గ్రామకంఠం (ప్రభుత్వ పోరంబోకు) భూమిని సరైన ఆధారాలు, సహాయక పత్రాలు లేకుండా ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసినట్లు అందిన ఫిర్యాదుపై జాయింట్ కలెక్టర్ విచారణ చేపట్టారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ కావడంతో ప్రస్తుతం డోన్-1 క్లస్టర్ వీఆర్ఓగా పనిచేస్తున్న మల్లారెడ్డిని బుధవారం సస్పెండ్ చేసినట్లు జాయింట్ కలెక్టర్ నేడోక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీ,బీసీ ఓటర్ల గుర్తింపు పై గ్రామ సభలు

జూపాడుబంగ్లా, సెప్టెంబర్: 3: (నంది పత్రిక) మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2026 సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు కోసం గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లు గుర్తింపు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ సభలకు గ్రామ ప్రజలు హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు రోకియా బేగం

నంద్యాల ప్రతినిధి సెప్టెంబర్ 3 నంది పత్రిక: ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు రోకియా బేగం గురువారం నంద్యాలలోని వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని సిబ్బందితో మాట్లాడి, అక్కడ నిర్వహిస్తున్న కేసులు, బాధిత మహిళలకు అందిస్తున్న సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు.సెంటర్‌లో సిబ్బంది అందరూ విధులకు హాజరై చురుకుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం సెంటర్‌లోని బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,

వారికి పలు సూచనలు చేశారు. బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతరం వన్ స్టాప్ సెంటర్ పరిసరాలను పరిశీలించి, సెంటర్‌లోని వసతులు, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. బాధిత మహిళలకు సురక్షితమైన వాతావరణంతో పాటు అవసరమైన సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి దేవి, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఉమా మహేశ్వరమ్మ, వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ శిరీష, ఓ ఎస్ సి సిబ్బంది పాల్గొన్నారు.

ఆకాశ్ ఆనంద్ ఇంకా పరిణతి చెందలేదు

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధినేత్రి మాయావతి తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్ద బాధ్యతలు చేపట్టే స్థాయిలో ఆయన ఇంకా పరిణతి సాధించలేదని స్పష్టం చేశారు. దీంతో వచ్చే ఏడాది జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఆకాశ్ ఆనంద్ పార్టీని నడిపించే అవకాశం లేదనే సంకేతాలు వెలువడ్డాయి. బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో మాయావతి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆకాశ్ ఆనంద్ పార్టీలో కొనసాగుతారని, అయితే ప్రస్తుతం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం సరికాదని చెప్పారు. పరిస్థితులను ఆయన పరిణతితో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. “ఆకాశ్ ఆనంద్ పార్టీలో పనిచేయడానికి నేను అనుమతించాను. అయితే ఈ విషయంలో ఆయన మరింత పరిణతి సాధించాలి. అప్పటివరకు ఆయనకు ముఖ్యమైన పార్టీ బాధ్యతలు అప్పగించడం సముచితం కాదు” అని మాయావతి పేర్కొన్నారు. పార్టీని కాపాడుకోవడంతో పాటు ప్రజలకు మరింత చేరువ కావడంపై దృష్టి పెట్టాలని ఆమె పార్టీ నేతలకు సూచించారు. ప్రత్యర్థులు లంచాలు, బెదిరింపులు, వివక్ష వంటి మార్గాలతో బీఎస్పీని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మాయావతి వ్యాఖ్యల తర్వాత ఆకాశ్ ఆనంద్ తన ‘ఎక్స్’ ప్రొఫైల్‌ను కూడా మార్చారు. గతంలో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు తన ప్రొఫైల్‌లో ‘బీఎస్పీ కార్యకర్త’గా పేర్కొన్నారు. దీంతో ఆయన మద్దతుదారుల్లో నిరాశ వ్యక్తమైంది. ఆకాశ్ ఆనంద్‌ను 2025 ఆగస్టులో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా నియమించారు. దీంతో ఆయన మాయావతి తర్వాత పార్టీలో కీలక నేతగా ఎదుగుతున్నారనే అంచనాలు ఏర్పడ్డాయి. యువతను బీఎస్పీ వైపు తీసుకురావడంతో పాటు యూపీలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారని అప్పట్లో మాయావతి ప్రకటించారు. తాజా పరిణామాలతో ఆ అంచనాలపై అనిశ్చితి నెలకొంది...

వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంను సమర్థవంతంగా అమలు చేయాలి

వెట్టి చాకిరీ బాధితులను గుర్తించి తక్షణమే విముక్తి కల్పించాలి: ఏఎస్పీ ఖాదర్ బాషా

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 03(నంది పత్రిక):- వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, వెట్టి చాకిరీకి గురవుతున్న వారిని గుర్తించి తక్షణమే విముక్తి కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు ఎస్పీ ఖాదర్ బాషా సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు జిల్లా మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం, 1976పై అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, కార్మిక శాఖ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, డీఆర్డీఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి చట్టపరమైన నిబంధనలు, వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించే విధానం, బాధితులను తక్షణమే వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించే ప్రక్రియ, వారి పునరావాసం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. అలాగే వెట్టి చాకిరీ నుంచి విముక్తి పొందిన బాధితులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర పునరావాస పథకం (సెంట్రల్ రెహబిలిటేషన్ స్కీం) ద్వారా అందించే సహాయం, పునరావాస చర్యలు, బాధితుల సామాజిక, ఆర్థిక స్థిరత్వానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వెట్టి చాకిరీ నిర్మూలన అనేది కేవలం ఒక శాఖకు సంబంధించిన బాధ్యత కాదని, రెవెన్యూ, పోలీస్, కార్మిక, సాంఘిక సంక్షేమ, విద్యా, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు సమన్వయంతో పనిచేయడం ద్వారా మాత్రమే ఈ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని ఏఎస్పీ ఖాదర్ బాషా పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అనుమానాస్పద పరిస్థితులను గుర్తించి, బాధితుల హక్కులను పరిరక్షిస్తూ, చట్ట ప్రకారం వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, బాధితులను గుర్తించడం నుంచి విముక్తి, పునరావాసం వరకు చేపట్టాల్సిన చర్యలపై స్పష్టత కల్పించారు.

మైలవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి పెద్దపీట.

-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రూ.7.9 కోట్లతో మూడు ప్రధాన రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన. రెడ్డిగూడెం మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.

ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం, సెప్టెంబర్ 3, నంది పత్రిక మైలవరం నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.ఇందులో భాగంగా రెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.7.9 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు ప్రధాన రహదారుల అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపనలు చేశారు.రూ.2.2 కోట్ల అంచనా వ్యయంతో విజయవాడవిస్సన్నపేట ప్రధాన రహదారి నుంచి నరుకుళ్లపాడు వరకు చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు తాటిగూడెం వద్ద ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా రూ.3.3 కోట్ల అంచనా వ్యయంతో విజయవాడవిస్సన్నపేట రహదారి నుంచి అన్నేరావుపేట వరకు నిర్మించనున్న రహదారి అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన చేశారు.మరోవైపు రూ.2.4 కోట్ల అంచనా వ్యయంతో ఎం.ఎన్.కె. రోడ్డు నుంచి మాధవరం వరకు వయా కూనపరాజుపర్వ మీదుగా చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆయా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉన్న గ్రామాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడం ద్వారా ఆయా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. రహదారుల అభివృద్ధితో వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడంతో పాటు, అత్యవసర సమయాల్లో రాకపోకలు సులభతరం కానున్నాయి.ఎప్పటినుంచో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న రహదారి సమస్యలకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించి, పనులకు శంకుస్థాపన చేయడం పట్ల స్థానిక ప్రజలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హోలీ రోసరి పాఠశాలలో ముందస్తుగా ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 3 (నంది పత్రిక):వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండల కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థ 'హోలీ రోసరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్'లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. నిజానికి మరుసటి రోజు పండుగ కావడంతో ఆ రోజు పాఠశాలకు ప్రభుత్వ హాలిడే (సెలవు) ఉన్నందున, విద్యార్థులందరూ కలిసి పండుగను ఆనందించేలా ఒక రోజు ముందే ఈ సంబరాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సునీల్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

చిన్నారుల రాధాకృష్ణుల వేషధారణలు: ఈ సందర్భంగా పాఠశాల చిన్నారి విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో అలరించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తలపై నెమలి పించాలు, చేతిలో పిల్లనగ్రోవులతో చిరునవ్వులు చిందిస్తున్న చిన్నారుల రూపాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సంస్కృతిని చాటిచెప్పేలా వేడుకలు: కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సునీల్ మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై గౌరవాన్ని, భక్తిభావాన్ని పెంపొందించడానికే ఇలాంటి పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండుగ రోజు సెలవు ఉన్నప్పటికీ, విద్యార్థులలో పండుగ వాతావరణం మిస్ కాకూడదనే ఉద్దేశంతోనే ఈ ముందస్తు వేడుకలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులందరికీ ఆయన ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కృష్ణుడి భక్తి గీతాలకు చేసిన నృత్యాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల మరియు సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు సినీ నటుల ప్రశంస

సినీ నటుడు శ్రీకాంత్, మేజర్ రవి చిత్ర బృందం బాపట్ల సూర్యలంక సందర్శన పర్యాటక రంగ అభివృద్ధి బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృషి ప్రశంసనీయం

బాపట్ల బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 3 నంది పత్రిక బాపట్ల ఎమ్మెల్యేవేగేశన నరేంద్ర వర్మ రాజు ను సినీ నటులు ప్రశంసించారు. అందమైన సూర్యలంక అభివృద్ధికి అనుబంధమైన అభివృద్ధితో పర్యాటక మణిహారంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే కృషి అభినందనీయమని అన్నారు. ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన సుందర సూర్యలంక సముద్ర తీరం లో సినీ నటులు సందడి చేశారు.సంతరించుకుంది. ప్రముఖ హీరో శ్రీకాంత్, మలయాళ స్టార్ డైరెక్టర్ , నటుడు మేజర్ రవి తమ చిత్ర బృందంతో సూర్యలంక తీరాన్ని సందర్శించారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీరంతా సూర్యలంక సందర్శించారు.. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘన స్వాగతం పలికారు. యాగంటి రిసార్ట్స్ వేదికగా జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, గంటా శ్రీనివాసరావు, హీరో శ్రీకాంత్ తదితరులు సుదీర్ఘంగా సూర్యలంక అభివృద్ధిపై సంభాషించారు.ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఒక చక్కటి పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న సముద్ర తీరంలో గడపటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడి ప్రకృతి సౌందర్యం, అలల హోరు మనసుకు ఎంతో ప్రశాంతతను ఇస్తున్నాయని కొనియాడారు. , ఈ సుందర తీరం సినిమా షూటింగ్ లొకేషన్స్ కు ఎంతో అద్భుతంగా,అనుకూలంగా ఉందని పేర్కొన్నారు.బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, సూర్యలంక తీర ప్రాంతాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న ప్రత్యేక కృషిని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. పర్యాటకులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించడంతో పాటు, ఈ ప్రాంతాన్ని ఒక మేజర్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ఎమ్మెల్యే చేస్తున్న నిరంతర ప్రయత్నాలు , ప్రణాళికలను వారు అభినందించారు. ఈ ప్రత్యేక భేటీలో ప్రముఖ మలయాళ నటుడు మహాదేవన్, టాలీవుడ్ నటుడు రాజా రవీంద్ర, సినీ నిర్మాత సురేష్ కొండేటితో ఇతర నటులు పాల్గొన్నారు. రాజకీయ, సినీ రంగాల అగ్రనేతలంతా ఒకే వేదికపై కొద్దిసేపు సరదాగా గడుపుతూ కెమెరాకు ఫోజులివ్వడం అక్కడి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది.

ఎస్వీ కుమారుడి రిసెప్షన్ కు హాజరైన

మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 3 నంది పత్రిక మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్‌రెడ్డి కుమారుడు జనక్ వివాహ రిసెప్షన్ వేడుకకు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, పీపీ నాగిరెడ్డి, విజయ డైరీ మిల్క్ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి సీనియర్ న్యాయవాది అశ్వర్థ రెడ్డివేదికపై నూతన వధూవరులు శ్రియజనక్‌లను వైఎస్ జగన్ ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనంద మయ మైన వైవాహిక జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. వధువు శ్రియ.. రాజమండ్రి 'రుడా' మాజీ చైర్మన్ షర్మిలారెడ్డి, మేడపాటి అనిల్‌రెడ్డి దంపతుల కుమార్తె కావడం విశేషం.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కలిసిన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూల్ నగరంలో పర్యటించారు నగరంలోని సెయింట్ జోసెఫ్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కుమారుడు జన వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డి పి పి నాగిరెడ్డి గంధం రాఘవరెడ్డి నరసింహారెడ్డి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు.

కూతురి రాజకీయ భవితవ్యం కోసమే!

నేడు రాష్ట్ర రాజకీయాలు కొండా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. అధిష్టానం ఎటువైపుగా అడుగులు వేస్తుందో అని ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు. కానీ కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొండా సురేఖ రాజీనామా వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని, లేదంటే పార్టీ నుండి బర్తరఫ్ చేస్తామని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేయటంతో కొండా కపుల్ రాజకీయ భవితవ్యం గందరగోళంలో పడింది. కూతురు చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖ రాజకీయ జీవితాన్ని మార్చేస్తుంది అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్టానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవల సీఎం రేవంత్ పరకాలలో మళ్ళీ టికెట్ రేవూరి ప్రకాష్ రెడ్డికే అని ప్రకటన చేయటంతో సుస్మిత ఆశలమీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళనలో ఉన్న కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి. దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయి. అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తల్లిదండ్రులు తమ బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం తమ పదవి, పార్టీలోని స్థానం, దశాబ్దాలుగా నిర్మించుకున్న రాజకీయ జీవితాన్ని రిస్క్ చేయటం మామూలు విషయం కాదు. కానీ కొండా దంపతులు ఈ రిస్క్ చేశారు. ఏదేమైనా ఎదో ఒక రచ్చతో నిత్యం ప్రజల మధ్యన హాట్ టాపిక్ గా నిలుస్తూ కొత్త రకం ప్రచారానికి తెర తీస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఊపందుకుంటున్నాయి. మంత్రివర్గం నుండి కొండా సురేఖకు ఉద్వాసన పలుకుతున్న క్రమంలో కొండా దంపతుల రాజకీయ భవితవ్యంపైన చర్చ జరుగుతోంది. మొదట నుండి వివాదాస్పదులే అయినప్పటికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బలమైన కేడర్, వరంగల్ లో బలమైన పట్టు, ఉన్న మంత్రి కొండా సురేఖ, కొండా మురళీ దంపతులు నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భవించేందుకు సమాయత్తమవుతున్నారనే వార్తలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. బీసీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవమే ప్రధాన అజెండాగా వారు ఈ నిర్ణయం తీసుకోబోతున్నారని వారి అనుచరులు, శ్రేయోభిలాషులు చెబుతున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ఆత్మగౌరవ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా వారు వ్యూహ రచన చేస్తున్నారని సమాచారం. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, పుష్కలమైన ప్రజా మద్దతు, అంగబలం, ఆర్థిక బలం తమకు అనుకూలంగా ఉన్నాయని కొండా దంపతులు భావిస్తున్నారు.ప్రస్తుతం బీసీ మేధావులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారులతో విస్తృత స్థాయిలో సమాలోచనలు కొనసాగుతున్నాయి. కొండా దంపతుల నిర్ణయం బీసీల ఏకీకరణకు ఇది మంచి అవకాశం అని వారి మద్దతుదారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తెచ్చి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు ఈ చర్య దోహదపడుతుందని అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో టికెట్లు దక్కక నిరాశలో ఉన్న సమర్థులైన నాయకులకు అవకాశం కల్పించి, వారిని గెలిపించుకునే వ్యూహంతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. కోదండరామ్, కవిత, తీన్మార్ మల్లన్న వంటి నాయకులు స్వంత వేదికల ద్వారా గుర్తింపు పొందినట్లే, దశాబ్దాలుగా ప్రజాదరణ ఉన్న తాము కూడా స్వతంత్రంగా ముందుకు రావాలనే ఆలోచన కొండా దంపతుల్లో ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు.

ప్రకటన అనంతరం నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి కొండా దంపతులు కొత్త రాజకీయ పార్టీ పెడితే వారి వెంట నడిచేవారు ఎందరు? వారు ఈ ప్రయత్నంలో సక్సెస్ అవుతారా అన్న చర్చ కూడా సాగుతుంది. అయితే, దీనిపై కొండా కుటుంబం నుండి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.

నందిగామలో ఎమ్మెల్యే సౌమ్య విస్తృత పర్యటన

మహిళలకు నైపుణ్య శిక్షణ

ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంపై అవగాహన

టీడీపీ నేతకు పరామర్శ

విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 3 నంది పత్రిక నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం నందిగామ పట్టణంలోని అనాసాగరం గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో నిర్వహించిన కాస్ట్యూమ్ జ్యువెలరీ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఎమ్మెల్యే సౌమ్య సర్టిఫికెట్లు అందజేశారు. తక్కువ పెట్టుబడితో ఇంటి వద్దే ఆభరణాల తయారీని వృత్తిగా కొనసాగించి ఆదాయం పొందవచ్చని సూచించారు. నైపుణ్యాభివృద్ధితో మహిళలను ఆర్థికంగా సాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారుఅనాసాగరంలో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య డోర్‌టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి పనులను అవసరం, ప్రాధాన్యత ఆధారంగా దశలవారీగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నందిగామ పాత బైపాస్ రోడ్డులో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ నేత వడ్డెల్లి నగేష్‌ను ఎమ్మెల్యే సౌమ్య స్వగృహంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com